కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శనివారం 14, డిసెంబర్ 2024 16 పేజీలు


# ఆరోగ్య మహిళ పరీక్షలు పూర్తి చేయాలి

శుక్రవారం సభలో కలెక్టర్ పమేలా సత్పతి




9లో...

కరీంనగర్,ప్రభాతవార్త : జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.



16 లో..

## భరతనాట్యంలో ప్రతిభ కనబర్చిన
# ఆల్ఫోర్స్ విద్యార్థిని

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: విద్యార్థి దశ నుండే విద్యతో పాటు అంతకు మించిన క్రమశిక్షణ, ఆటలు, పాటలు, నాట్యాలు సంగీత, సాహిత్యాలపై విద్యార్థులకు మక్కువ కలిగేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలి. అప్పుడే వారిలో దాగి ఉన్న సృజనాత్మకత వెలికితీయడం జరుగుతుంది. అందులో భాగంగానే కరీంనగర జిల్లా హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఒకటోవ తరగతి చదువుతున్న చిన్నారి ఎం. లియా భరతనాట్యంలో శిక్షణ పొంది, గత రెండు రోజుల క్రితం ఉత్తర ప్రదేశ్‌లోని రామజన్మభూమి అయోధ్యలో సంగీత నృత్యాంజలిలో నిర్వహించిన, భరతనాట్య ప్రదర్శనలో లియా అత్యంత ప్రతిభను కనబర్చి ఘన విజయం సాధించింది.



# ఆగని దందా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: మల్టీ లెవెల్ మార్కెటింగ్, కరెన్సీల పేర్లతో అమాయక ప్రజలను, నిరుద్యోగులను, ఉద్యోగులను, మహిళలను, అధిక డబ్బులు సంపాదించవచ్చునని, విదేశీ టూర్లు మాయ మాటలు చెప్పు అనేకమంది వద్ద లక్షలు కాజేసి కోట్లు సంపాదించి మల్టీ లెవెల్ వ్యాపారాలు చేతులెత్తేసిన సంఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది.

- జగిత్యాలలో నూతనంగా మరో మూడు ఆన్లైన్ వ్యాపారాలు
- మళ్లీ మొదలైన వ్యాపారాలు
- ఎం ఎల్ ఎం మోసాలు
- హవాలా రూపంలో విదేశాలకు డబ్బుల తరలింపు
- ఈ మల్టీ లెవెల్ మోసాల తో అమాయకులు బలి
- భూము లమ్మి ఇల్లు కుదవ బెట్టి అప్పులు చేసి క్రిప్టి కరెన్సీలో పెట్టబడులు
- కోట్లకు పడగలెత్తిన సేవన్ స్టార్లు
- ఐఫోన్లు ఆశ చూపు తూ ఆన్లైన్ మీటింగులకు ఆహ్వానం
- జిల్లాలో మూడు వేల కోట్లకు పైన వ్యాపారం
- తీవ్రంగా నష్టపోతున్న సామాన్య ప్రజలు
- ఉద్యోగులను, నిరుద్యోగులను మహిళలు ఆకర్షించడానికి గల్ఫ్ టూర్లు
- చోద్యం చూస్తున్న నీఘా వ్యవస్థ
- ఈ డి కి ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్న బాధితులు

2 లో..



2 లో..

## నిబంధనల ప్రకారం గ్రూప్ 2 పరీక్షలు
# పకడ్బందీగా నిర్వహించాలి

- పరీక్షల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ
- ఉదయం 09.30 గంటల తరువాత అనుమతి లేదు
- మధ్యాహ్నం 02.30 గంటల తరువాత అనుమతి లేదు
- మొబైల్ ఫోన్లకు అనుమతి లేదు
- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ 2 నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.

## బీజాపూర్‌లో
# ఎదురుకాల్పులు

ఇద్దరు మావోయిస్టులు మృతి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బాసగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేడ్ర అటవి ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.



2 లో..

# ఆగని దందా

మొదటి పేజీ తురువాయి..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమై నెలకో విదేశీ పర్యటన, మూడు నెలలకోసరి కొత్త క్రిప్టో కరెన్సీ కంపెనీ పేరుతో అమాయకులకు మాయ మాటలు చెప్పి బురిడీ కొట్టించి కోట్లకు పడగలెత్తున్నా రు. అంతేకాకుండా మరో మూడు ఆన్లైన్ వ్యాపారాలను తీసుకువచ్చి పెట్టుబడులు పెట్టాలని ,మొదట జాయిన్ అయితే డబ్బులు ఎక్కువ వస్తున్నాయని మాయమాటలతో జాయిన్ చేసుకుంటున్నారు. మా మీద నమ్మకం లేకపోతే ఐదు లక్షలు ఇవ్వండి మీకు నిజాంబాద్ రోడ్డు లోని మేడిపల్లి ప్రాంతంలో గుంట ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేస్తానని హామీలు ఇస్తున్నారు జగిత్యాల జిల్లాలో ప్రారంభమై ఒక క్రిప్టో కరెన్సీ, ఎం ఎల్ ఎం ప్రోగ్రాం ఏర్పాటుచేసి కొందరు ఈ వ్యాపారంలో ఏలా మోసగించవచ్చో పసిగట్టి వ్యూహా త్మకంగా వ్యవహరిస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా 15 వేల కోట్లకు పైగా గొలుసుకట్టు విధానంలో రూ.1 ల క్షనుండి మొదలుకొని ఒక్కొక్కరి నుండి రూ.50లక్షల నుండి రూ.1కోటి2 కోట్ల వరకు డిపాజిట్ రూపంలో సేకరించి పెట్టుబడులు పెట్టిస్తున్నారు . ప్రపంచవ్యాప్తంగా క్రిప్టో కరెన్సీ లోని ఒక కంపెనీకి 35 మంది స్టార్ స్థాయి ఏజెంట్లు ఉంటే ఒక్క జగిత్యా లలోనే 4మంది 7స్టార్ ఏజెంట్లు ఉండటం తో వారు జగిత్యాలలో ప్రారంభించిన ఈ గొలుసుకట్టు వ్యాపారాన్ని జగిత్యా లజిల్లాలోని అన్ని గ్రామాలకు విస్తరించి చుట్టుపక్కల మంచిర్యాల్ నిర్మల్ , నిజాంబాద్ జిల్లాలకు వ్యాపారం విస్తరించింది జగిత్యాల జిల్లాకు అనుకొని ఉన్న నిజామాబాద్, ఆదిలా బాద్ ఉమ్మడి జిల్లాలో ఉన్న పట్టణాలకు విస్తరింపజేసి కోట్ల రూపాయాలు వసూ లు చేసి ఇక్కడి నుండి హవాలా రూపం లో దుబాయికి భారీ నిధులు మళ్లించి అక్కడ పలు పెద్ద వ్యాపారాలు ప్రారంభించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గత ఏడాది కాలం గా రాష్ట్ర వ్యాప్తంగా, ఉమ్మడి జిల్లాలో గత ఆరు నెలల్లో పలు ప్రాంతాల్లో నుండి క్రిప్టో కరెన్సీ , ఎం ఎల్ ఎం పేరుతో సంపాదించిన కో ట్లరూపాయాలను హవాలా రూపంలో ఎక్కువగా నిధులు దుబాయికి తరలిం చి అక్కడ రియల్ ఏస్టేట్, స్టార్ హోటల్ రంగా ల్లో పెట్టుబడులు పెట్టి కొన్ని కోట్ల రూపా యాలు దండుకుంటున్నారు ఇక్కడి నుండి డిపాజిట్లు రూపంలో సేకరించి నక్రిప్టో పెట్టుబడుల డబ్బులను ఇక్కడి హవాలా ఏజెంట్లు కు అప్పజెప్పుతూ దుబా యి, షార్జా, అబుదాబిలోని అక్కడి హావా లా ఏజెంట్ల ద్వారా కొన్ని వేల కోట్ల రూపా యాలు అక్కడి దీరామ్ మార్చి ఫె రనిబంధనలను ఉల్లంఘించి పెద్ద ఎత్తు నవిదేశాలకు పంపించడానికి చెల్లించే పన్నులను ఎగవేసినట్లు తెలిసింది. 7 స్టార్ లు లగ్జరీ జీవితాలు.. గతంలోజగిత్యాలలో కిరాయి ఇంట్లో ఉంటు , చిన్నాచితక పనులు చేసుకుంటూ 7 స్టార్ ల స్థాయి కి ఏజెంట్లు ఎదిగి సామాన్యులతో పెట్టు బడులు పెట్టించి మోసం చేస్తున్న రు విదేశాల్లో ఉన్న పలువురు ఒకేసారి క్రిప్టో కరెన్సీ పుణ్యమా అని కోట్ల రూపా యాల ఈజీమనీని చూసి అన్ని పనులు పక్కకు పెట్టి క్రిప్టో కరెన్సీ గొలుసుకట్టు వ్యాపారంలోనే దిగి కొన్ని వందల కో ట్లకు పడగలెత్తున్నారు. చిరు వ్యాపారులో ఉండి అద్దె ఇల్లులో ఉంటున్న వారు కోట్లకు పడగలతడంతో పలువురు ఆచార్యానికి గురవుతున్నారు యూబిట్ కాయిన్ పేరుతో ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైన కరెన్సీ దందా రెక్సస్, మెటా ఫండ్, ఫ్లోర్ జిబి, యూనిట్ మేట వంటి పలు పేర్లతో పెద్ద ఎత్తున కోట్ల రూపా యాలను దోచుకుంటున్నారు .జగిత్యాల జిల్లాలో మాయమాటలతో వ్యాపారాలు.. కొందరు వ్యాపారంలో కొన్ని కోట్ల రూపా యాలు వసూలు చేసుకొని హైద్రాబాద్ లో రియల్ ఏస్టేట్ రంగంలో పెట్టుబడు లు పెట్టినట్లు తెలిసింది. రెక్సేస్ కంపెనీ దుబాయి కేంద్రం కొంతమంది హవాలా వ్యాపారం ప్రారంభించి ఉమ్మడి జిల్లా లో పెద్ద ఎత్తున మోసం చేసి కోట్ల రూపా యాలు దండుకోగా, పలువురిపై పోలీసు లు కేసులు నమోదు చేసి నారు కోట్లు సంపాదించే వారిని వదిలిపెట్టారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పలు ప్రాంతాలతో పాటు, ఉమ్మడి జిల్లా నుండి మెటాఫండ్ లో పెట్టుబడులు పెట్టి న వారంత ఆ కంపెనీ సీఈవో చుట్టు తిరిగి దొరకడం లేదని , ఇప్పటికే ఐదు నెలలుగా వాయిదాలు పెట్టుకుంటూ కాలం గడుపుతున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ చైన్ సిస్టంలో పె ద్దమొత్తంలో కమిషన్ వస్తుండడంతో చాలా మందిని చేర్పిస్తూ ఏజెంట్లు లా భపడుతున్నారు. ఇదిలా ఉండగా కొందరు అమాయకులను , నిరుద్యోగులను,ప్రభుత్వ ఉద్యోగులను పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్లను, బ్యాంకు ఉద్యోగులను, ఉపాధ్యాయులను వైద్యులను, మహిళా సంఘాల వారిని,మహిళలు ఈ రంగంలోకి దించి వ్యాపారాలు ను చేయిస్తున్నారు. కొందరు ఉద్యోగం మన్పించి ఈ మల్టీలెవల్ మార్కెటింగ్లో దించినట్లు సమాచారం , ప్రతి ఒక్కరి దగ్గర లక్షలు పెట్టించి ప్రతి రోజు నమ్మించి 10 వే లకోట్లకు పైగా వ్యాపారం చేసి డబ్బులు చెల్లించిన వారికి ఒక్క రూపాయి కూడా తిరిగి రాక, కంపెనీ మూతపడడంతో చేతులెత్తేశారు. చివరికి దుబాయికి వెళ్లి డాలర్ల రూపంలో చెల్లిస్తామని నమ్మించి చేతులేత్తేశారు. ఈ మల్టీ లెవల్ వ్యాపా రంలో అధికారులు, ఉద్యోగులు, పోలీ సుశాఖలోని అధికారులు, చిరు వ్యాపారాలు చేసుకునే వారు వారి కుటుంబ సభ్యుల పేర్లతో వందల కోట్లకోట్ల రూపాయా లపెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. పోలీసు అధికారులు ఉండడంతోనే పలు సం దర్భాల్లో ఫిర్యాదులు వస్తున్న లోతుగా విచారణ జరగడం లేదని పలువురు పేర్కొంటున్నారు. యూబిట్ కు అను బంధ సంస్థ అయిన అప్పార్ట్ బో ట్రేడింగ్ పేరుతో 6 నెలలు కావస్తు న్నఇప్పటి వరకు పెట్టుబడి పెట్టిన వారికి ఒక్క రూపాయి కూడా తిరిగి రాలేదని తెలిసింది. ఈ వ్యాపారంపై కేంద్ర సంస్థలు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపితే మరింత సమాచారం బయటకు వచ్చే అవకాశం ఉంది. నిర్మల్లో అట్టి వ్యాపారంపై ఈ డి గట్టినిగా పెట్టి చర్యలు తీసుకోవడంతో వ్యాపారం తగ్గుకు ముఖం పట్టింది . మోసాలు జరుగుతున్న నిత్యం ఏదో ఒక కొత్త పేరుతో వసూళ్లు చేస్తున్నారు. బినామీ ఖాతాల ద్వారా లావాదేవీలు.. గత సంవత్సర కాలంగా జగిత్యాల జిల్లా కేంద్రం ద్వారా కొనసాగుతున్న ,క్రెప్టో కరెన్సీ , ఎం ఎల్ ఎం, ప్రోగ్రాం వ్యవహారంలో దీని రథసారథు లు అయిన 7 స్టార్లు,5 స్టార్లు కలిగిన వారు ఉన్నారు. రెక్సేసు లో డబ్బులు పెట్టినవారు ఫిర్యాదు చేయగా కొందరిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు, మెటా పండులో అనేక మంది డబ్బులు పెట్టగా మొదలుపెట్టిన వారు కోట్ల డబ్బులు సంపాదించగా చివర పెట్టినవారు తీవ్రంగా లాస్ అయ్యారు దీంతో డబ్బులు పెట్టిన పలువురు అగ్రహం వ్యక్తం చేయగా ఈనెల అనేలా ఉంటూ ఐదు నెలల నుండి కాలం గడుపుతున్నట్లు బాధితులు పేర్కొంటున్నారు. జిల్లాలో ముగ్గురు వ్యక్తులు 7 స్టార్లుగా ఎదిగి కోట్లు సంపాదించి పలువురుని మోసం చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధపడితే డబ్బులు ఇస్తామని హామీ ఇస్తున్నట్లు సమాచారం అలాగే ఈ ఎల్ ఎం ఎల్ ఎం ప్రోగ్రాముల్లో, రెక్సేర్స్ , మేటా పంఢ్, యూనిట్ మెటాలో కూడా ఉద్యోగులు, నిరుద్యోగులు,, మహిళలునుఅనేకమంది డబ్బులు పెట్టి తీవ్రంగా నష్టపోయామని, డబ్బులు ఇవ్వకపోతే ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. మరికొందరు బాధితులు, ఈ డి కి ఫిర్యాదు చేయడానికి సిద్ధం అవుతున్నట్లు సమాచారం



# బీజాపూర్‌లో ఎదురుకాల్పులు

మొదటి పేజీ తురువాయి..

నేంద్ర అడవుల్లో పెద్ద సంఖ్యలో నక్సల్స్ ఉన్నట్లు నిఘా వర్గాలు బీజాపూర్ జిల్లా పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసు అధికారులు సిఆర్ పిఎఫ్ బస్తర్ ఫైటర్స్ ఉమ్మడి బృందాన్ని సెర్చ్ ఆపరేషన్ కోసం పంపారు. కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ప్రాంతంలో అడపదడపా కాల్పులు జరుగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఎదురుకాల్పుల్లో మృతిచెందిన కవ్వాసి హంగా సోమద కల్ములపై బాసగూడ పోలీస్ స్టేషన్ లో మూడు కేసులు నమోదయ్యాయని అన్నారు. సోమదా కల్మపై ఆవుపల్లి పోలీసు స్టేషన్ లో శాశ్వత వారెంట్ పెండింగ్ లో ఉండగా అతనిపై లక్ష రివార్డు ఉందని కాగా తిమ్మాపూర్ అంగన్ వాడీ కార్యకర్త హత్య ఘటనలో ప్రవేయం ఉందన్నారు. ఎన్ కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో గాలించిన భద్రతా బలగాలకు12 బోర్ సింగిల్ షాట్ గన్ కంట్రీమేట్ గన్ 5 కిలోల టిఫిన్ బాంబ్ ప్రింటర్ పర్స్ మావోయిస్టు యూనిఫాం వైర్ లెస్ సెట్ బ్యాటరీలు సాహిత్య పుస్తకాలు ఇతర వస్తువులు లభించినట్లు ఆయన తెలిపారు.

# ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం

## నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్



సులభంగా డబ్బు సంపాదించడమే లక్ష్యంగా కొన్ని సందర్భాల్లో నేరమని తెలిసినా కొంత మంది అడ్డదారులను ఎంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇంటి ఆవరణలో సాధారణ మొక్కలను పెంచినట్టుగా ఓ వ్యక్తి డబ్బు కోసం తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన ఆ వ్యక్తిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోలోని న్యూ శాయంపేట ప్రాంతంలో నివాసం వుంటున్న అట్ల వెంకట నర్సయ్య (72), వ్యవసాయం కూలీగా పనిచేస్తూనే సులభంగా మరింత డబ్బు సంపాదించాలను కున్నాడు. ఇందు కోసం వెంకట నర్సయ్య తన ఇంటి పెరట్లో ఐదు అడుగుల గంజాయి మొక్కలు పెంపకం చేపట్టి వాటిలో కొన్ని మొక్కలను ఎండబెట్టి విక్రయించేందుకు సిద్దమైయ్యాడు. నిందితుడు గంజాయి మొక్కలను పెంపకం చేపట్టినట్లుగా యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు పక్కా సమాచారం రావడంతో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివ కేశవులు గంజాయి పెంపకం చేస్తున్న ఇంటిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీ చేయడంతో ఇంటి పెరట్లో గంజాయి మొక్కను గుర్తించి సదరు మొక్కలను పెంపకం చేపట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని సుబేదారి పోలీసులకు అప్పగించారు. అనంతరం నిందితుడి పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ఆర్. ఎస్.ఐలు పూర్ణ, మనోజ్, నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# నిబంధనల ప్రకారం గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి





మొదటి పేజీ తురువాయి..

గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపర్ ఇండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, లోకల్ రూట్ ఆఫీసర్లకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. పరీక్ష కేంద్రంలో నిర్వర్తించాల్సి న విధులపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట ప్రభుత్వం, టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో ఈ నెల 15 ఆదివారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు, 16122024 సోమవారం ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు పరీక్షలు నిర్వహించను న్నామని తెలిపారు. పరీక్షకు మొత్తం 10907 ,మంది పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. జిల్లాలో 35 కేంద్రాలు..ఉదయం 09.30 గంటల తరువాత, మధ్యాహ్నం 02.30 గంటల తరువాత అభ్యర్థులకు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని, జగిత్యాల,కోరుట్ల, మెట్ పెల్లి, జేఎన్టీయూ, కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం అబ్జర్వర్స్ 35 డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 35,చీఫ్ సూపర్ ఇండెంట్స్ 35,ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పరిశుభ్రత పనులు చేయించాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరీక్ష కేంద్ర చిరునామా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు పరీక్ష రోజు నిర్దేశించిన సమయాన్ని కంటే ముందే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో, అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి,ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరింటెంట్లు , ఆర్సీఓ, జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

### ఇటుక బట్టి వలస కార్మికుల పిల్లలకు

# కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు వర్క్ సైట్ స్కూల్

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.





ఇటుక బట్టి వలస కార్మికుల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు వర్క్ సైట్ స్కూల్ పేరుతో పాఠశాలలు ప్రారంభిస్తున్న రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ బసంతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ, వెట్టి చాకిరి నిర్మూలన, కార్మికుల పిల్లలకు తప్పనిసరిగా విద్య పోలీసు ప్రధాన ధ్యేయంగా ఇటుక బట్టిలలో పలక బలపం పట్టాల్సిన చిట్టి చేతులు ఇటుక బట్టీలో తల్లిదండ్రులతో కలిసి ఇటుకలను చేస్తూ, మోస్తున్న కార్మికుల పిల్లల పరిస్థితి తెలిసి ఇటుక బట్టి యాజమానులతో మాట్లాడి కార్మికుల బాగోవులు చూడటంతోపాటు వారి పిల్లలను కార్మికులుగా మార్చవద్దని, ఖచ్చితంగా వారికి విద్యాభ్యాసం కల్పించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన వర్క్ సైట్ స్కూల్ క్లాస్ రూమ్‌లను సిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ ఒసం పోలీసు శాఖ నుంచి తమ వంతు సహకారం అందిస్తామని, చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలనే సదుద్దేశ్యంతో ప్రైవేట్ పాఠశాలల మాదిరిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ 70 మంది పిల్లలున్నారని, వారికి ఫస్ట్ క్లాస్ నుంచి ఫిఫ్త్ క్లాస్ వరకు ఒరిస్సా బాషలో నేర్పించడానికి ఒరిస్సా నుంచి టీచర్లు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని ఇటుక బట్టీలలో త్వరలో వర్క్ సైట్ స్కూల్ ఏర్పాటు చేసేలా చూస్తామని సిపి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వయంగా పుస్తకాలు, ఇతర సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, గోదావరిఖని ఎసిపి రమేష్, సుల్తానాబాద్ సిఐ సుబ్బా రెడ్డి, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్, బసంతనగర్ ఎస్ఐ స్వామి తదితరులున్నారు.

# జగిత్యాల జిల్లాలో పకడ్బందీగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**కలెక్టర్ శ్రీ తీ.సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు సర్వేను జగిత్యాల జిల్లాలో ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన అర్జీలో 202011 ను ప్రణాళిక ప్రకారంగా ప్రభుత్వం రూపొందించిన ఆప్ ద్వారా సర్వే నిర్వహించడం జరుగుతున్నది. సర్వే నిర్వహించుటకు గాను ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రభుత్వ ఉద్యోగిని మరియు మున్సిపాలిటీలలో ప్రతి వార్డు ఒకరు చొప్పున మొత్తం జిల్లాలో 514 మందిని ఇందిరమ్మ సర్వేయర్లను నియమించడం జరిగినది మరియు పరిశీలనకు మండల ప్రత్యేక అధికారులను ఎంపీడీవోలు మరియు మున్సిపల్ కమిషనర్లను నియమించడం చేయడం జరిగినది. దీనితో ప్రభుత్వం ఇచ్చిన సూచనల ప్రకారం ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయనైనది ప్రతి సర్వేయర్ ప్రతి గ్రామంలో మరియు ప్రతి వార్డులో పర్యటించుచూ ఆర్జిదారుని ఇంటికి వెళ్లి యాప్ ద్వారా ప్రస్తుతం నివసించుచున్న సొంత లేదా కిరాయి ఇంటి ముందు లబ్ధిదారుని ఫోటో తీయుచూ రేషన్ కార్డ్, ఆధార్ కార్డు ప్రజాపాలన దరఖాస్తులలో ఎంట్రీ చేసినవి సరిచూసుకొని ఇప్పుడు ఉన్న గృహం యొక్క పైకప్పు మరియు గృహము లోపల ఫోటోలో తీసుకోబడును. అట్టి ఫోటోలు జియో కొఆర్డినేట్స్ అనుసంధానం చేయబడును. వీటితోపాటు ఆర్జిదారుని యొక్క స్థలము డాక్యుమెంట్స్ పరిశీలించబడును( రిజిస్టర్ డాక్యుమెంట్స్, ఇంటి గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ ట్యాక్స్ కట్టిన రసీదులు, సాదా బైనామా, పట్టాదారు పాసుబుక్, అసైనేడ్ భూమి అయినచో పట్టా సర్టిఫికెట్, జీవో నెం. 58 ద్వారా పొందిన సర్టిఫికెట్లు లేదా కరెంటు బిల్లులు) వీటిలో ఏదైనా ఒక డాక్యుమెంట్ యాప్ లో అటాచ్ చేయవలెను. పైవాటిని అటాచ్ చేయని ఎడల భూమి లేనివారుగా నిర్ధారించబడును. కుటుంబంలో పెండ్లి కాబడిన ఫ్యామిలీ వారిగా గుర్తించబడును జిల్లాలోని ఆర్జిదార్లు అందరూ సర్వేకు వచ్చిన అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానములు మరియు సంబందిత డాక్యుమెంట్లు సమర్పించి మొబైల్ ఆప్ లో నమోదు చేయుటకు సహకరించవలసినదిగా తెలిపినారు. ఇట్టి సర్వే డిసెంబర్ 31 వరకు సర్వే చేయబడునని జిల్లా కలెక్టర్ శ్రీ తీ. సత్య ప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపినారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం, గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం రూ. 10,000 లు ఇవ్వాలని డిమాండ్ చేస్తు డిసెంబర్ 16, 17 తేదీల్లో మధ్యాహ్న భోజన కార్మికులు వంట బంద్ పెట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నామని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం నాయకులు జిల్లా విద్యాధికారికి ఇచ్చిన వినతి పత్రంలో తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకిచ్చే గౌరవ వేతనం, విద్యార్థులకిచ్చే మెనూ ఛార్జీలు పెండింగ్ లో ఉన్నాయి. నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి, వంట చేసి పెడుతున్నారు. దీంతో కార్మికులు అప్పుల పాలౌతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో చేసిన వాటికే బిల్లులు రాలేదు. పెరిగిన వేతనం కొన్ని జిల్లాల్లో కొన్ని మండలాల్లో మాత్రమే ఇచ్చారు. అది కూడా నెల నెలా సక్రమంగా ఇవ్వడం లేదు. ఒక పక్క ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పెరిగిన ధరలకనుగుణంగా పిల్లలకిచ్చే మెనూ ఛార్జీలు పెంచడం లేదు. కార్మికుల జీతాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెలల తరబడి పెండింగ్ లో ఉన్నాయి. కార్మికులకు ఇచ్చే జీతమే తక్కువ అది కూడా రాకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కేటాయించిన బడ్జెట్ పాత మెనూకే సరిపోవడం లేదు. మెనూ చార్జీలు పెంచాలని, కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేసి కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లోనే వేయాలి. వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలని, రాగి జావ పోయాలని ఒత్తిడి చేస్తున్నారు. గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ 2 గుడ్ల కు సరిపోదు. 3 గుడ్లు ఎలా పెట్టాలి. రాగి జావ ఖర్చులకు డబ్బులు ఇవ్వాలి. కార్మికులకు అదనపు పనికి అదనపు వేతనం ఇవ్వాలి. రాష్ట్రమంతటా గృహలక్ష్మి పథకం పేరుతో గ్యాస్ సిలిండర్ రూ.500/లకే ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రకటించి అమలుకు శ్రీకారం చుట్టింది. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు అవసరమైన గ్యాస్ ను ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతున్నాము. కావున తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన రూ.10,000 లు వెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 16, 17 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఇందూరి సులోచన, వెంకటాచారి, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య

వేములవాడ, ప్రభాతవార్త.

అనారోగ్య కారణాలతో వేములవాడ పట్టణానికి చెందిన సోమినేని మౌనిక (30) అనే వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గత కొంత కాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధ పడుతున్న మౌనికకు శుక్రవారం కడుపు నొప్పి రావడంతో బాధ భరించలేక శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి పోంశెట్టి తిరుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నట్లు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంభీరావుపేట,ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామ శివారులో శుక్రవారం ఏలాంటి అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఇందుకు సంబంధించిన నాయిని పరుశరాములు, గొర్రె కిషోర్ లను అరెస్టు చేసి వారి ఇసుక ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కావాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- గ్రూప్ 2 పరీక్షల నేపథ్యంలో అభ్యర్థులకు పలు సూచనలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఉదయం 10గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3గంటల నుంచి 5.30వరకు రెండు సెషన్లలో 4పరీక్షలు జరుగుతాయని, జిల్లాలో మొత్తం 9 వేల 18 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని, వీరి కోసం 18వేల పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులకు ఉదయం సెషన్‌లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్‌లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30గంటలకు, మధ్యాహ్నం 2.30గంటలకు మూసివేస్తాని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరినీ అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థి ఫొటో గ్రాఫ్, సంతకం యొక్క ముద్రించిన చిత్రాలు స్పష్టంగా ఉన్నప్పుడు హాల్ టికెట్ చెల్లుబాటు అవుతుందని, కావునా లేజర్ ప్రింటర్‌తో వీలైతే కలర్ ప్రింటగర్‌తో ఎ45 సైజ్ కాగితంపై హాల్ టికెట్‌ని ముద్రించాలని, పరీక్ష తేదీ నుంచి మూడు నెలల్లోగా తీసిన అభ్యర్థి పాస్ పోర్టు సైజ్ ఫొటోను పరీక్ష కేంద్రానికి వచ్చే ముందు హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో గమ్‌తో అతికించాలని లేకుంటే అభ్యర్థి దరఖాస్తు తిరస్కరణకు గురవుతుందని అన్నారు.

## ఉచిత దంత శిబిరాన్ని వినియోగించుకోవాలి

సుల్తానాబాద్ ప్రభాతవార్త



ఈనెల 15న ఆదివారం పట్టణంలోని స్థానిక స్వప్న కాలనీలో గల ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ తెలిపారు . సుల్తానాబాద్ లయన్స్ క్లబ్, తెలంగాణ డెంటల్ స్టుడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉచిత దంత వైద్య శిబిరాన్ని మండలంలోని ప్రజలు తమ దంత సమస్యల చికిత్సతో పాటు దంతాల రక్షణ కొరకు అవగాహన పొందాలని సూచించారు .

# ఎస్సీల ఏబిసిడి వర్గీకరణపై సిఎం రేవంత్ రెడ్డి స్పందించాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని పలువురు ఎస్సీలు అన్నారు. కోరుట్ల పట్టణ మండల ఎంఆర్పిఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళ సోదరీమణులు డప్పు కళాకారులు సింధు మాదిగల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టారు. ముందుగా పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలను వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 32 సంవత్సరాలుగా వర్గీకరణ పై కమిటీలు వేస్తూ వస్తున్నారు కానీ ఇప్పటి వరకు ఏ ఒక్క నాయకుడు పూర్తి స్థాయిలో వర్గీకరణ చేపట్టలేదన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో భారత దేశంలోనే మొట్టమొదటిసారి మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఏ బి సి డి ల వర్గీకరణ చేస్తామని వాగ్దానం చేశారన్నారు. అనంతరం ఏ కమిటీలతో సంబంధం లేకుండా తొందరగా ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని ఆర్డీఓ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంఆర్పిఎస్ ప్రధాన కార్యదర్శి వన తడుపుల అంజయ్య తో పాటూ నాయకులు కొంతం రాజం, రాజశేఖర్, మోర్తాడ్ నారాయణ, ఎర్ర శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు బలవంతుల సురేష్, పేట భాస్కర్,రాజేష్, సిహెచ్ లక్ష్మణ్, డివిజన్ నాయకులు శనిగారపు వినోద్, అన్ని గ్రామాల కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప పడిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని తిలక్ రోడ్ లో రుద్ర వసంత్ కుమార్ కన్నె స్వామి ఇంట్లో అయ్యప్ప పడిపూజ పట్టణ పురోహితులు పాలెపు రామ్ శర్మ వైదిక నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వాముల మూర్తులకు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాములు నిర్వహించిన భజన, పేటతుళ్ళి, శరణుఘోషలతో కన్నె స్వామి ఇల్లు మారుమ్రోగింది. అనంతరం కనుల పండుగ దివ్య పదునెట్టాంబడి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు జుంబర్తి రమేష్, గట్ల ఆనంద్, ప్రశాంత్,సాయి, అయ్యప్ప ఆలయ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తోటరాజు,రవి గౌడ్,గడ్డం మధు,రుద్ర శ్రీనివాస్, రవికుమార్, శ్రీధర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ ఖోఖో విభాగంలో సత్తా చాటిన కేపీఎస్ విద్యార్థులు

కోరుట్ల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో డిసెంబర్ 10 నుండి12 తేదీలలో కోరుట్ల జూనియర్ కాలేజ్ గ్రౌండ్ యందు నిర్వహించిన సీఎం కప్ వివిధ పోటీలలో కోరుట్ల మండల స్థాయి స్కూల్ మరియు కాలేజ్ విద్యార్థులు పాల్గొనగా కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఖోఖో విభాగంలో కోరుట్ల మండల స్థాయిలో ద్వితీయ స్థానం సాధించారని అదేవిధంగా వీరితోపాటు దాదాపు పది మంది విద్యార్థులు అథ్లెటిక్స్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మరియు సిల్వర్ మెడల్ సాధించడం గర్వ కారణమని విద్యార్థులకు చదువే కాకుండా క్రీడల్లో మరియు ఇతర రంగాల్లో కూడా నిష్ణాతులను చేస్తూ పట్టణంలోనే ప్రథమ స్థానంలో కోరుట్ల పబ్లిక్ స్కూల్ నిలిచిందని కరస్పాండెంట్, ప్రిన్సిపల్ గుజ్జేటి వెంకటేష్ తెలిపారు.విజేతలను పీఈటీ లు శంకర్, వనిత మరియు అధ్యాపక బృందం అభినందించారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న మోడల్ స్కూల్ ప్రిన్సిపల్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆంగ్ల విభాగంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్‌పై ప్రొఫెసర్ కొండ నాగేశ్వర రావు పర్యవేక్షణలో ఆయన చేసిన పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## పేరిణి నాట్య ఉచిత శిక్షణా శిబిరం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ శాస్త్రీయ నృత్యమైన పేరిణి నాట్య అభివృద్ధిలో భాగంగా తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ఆదేశాల మేరకు స్థానిక కోరుట్ల పట్టణంలో భాష సాంస్కృతిక శాఖ మరియు శ్రీ వేంకటేశ్వర పిన్నంశెట్టి కళాక్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో 20 రోజుల ఉచిత పేరిణి నాట్య శిక్షణ శిబిరం శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ త్యాగరాజ ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల పేరిణి అధ్యాపకులు పేరిణి సంతోష్, శ్రీ వేంకటేశ్వర పిన్నంశెట్టి కళాక్షేత్రం నాట్యాచార్యులు మధు, సూర్య, 80 మంది విద్యార్థులు, వాయిద్య బృందం పాల్గొన్నారు.

## సాయినాథుని దర్శించుకున్న జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని సాయిరామ నది తీరంలో వెలిసిన శ్రీ షిరిడి సాయిబాబా ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం దర్శించుకున్నారు. దత్త జయంతి సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలలో కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు రమేష్ శర్మ,, వినయ్ శర్మలు జువ్వాడి కృష్ణారావుకు మంగళ శాసనములు అందజేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రజల సుఖశాంతులతో వర్ధిల్లాలి అని సాయిబాబా ను కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుప్పాల ప్రభాకర్, నేమూరి భూమయ్య సతీష్ తదితరులు పాల్గొన్నారు


## విద్యార్థినిలకు దుప్పట్లు పంపిణీ

ధర్మపురి, ప్రభాతావర్త:

ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన దుప్పట్లను స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు స్థానిక ఎంఈఓ సీతాలక్ష్మి శుక్రవారం పంపిణీ చేశారు. అలాగే విద్యార్థినిలు చలి తీవ్రతతో స్నానికి చేయడానికి ఇబ్బందులు పడకుండా వాటర్ హీటర్ల సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు.



# కోరుట్ల వార్త



## బంగ్లాదేశీ హిందువుల మృతి పట్ల నివాళులు

కోరుట్ల, ప్రభాతవార్త:



బంగ్లాదేశ్ దేశంలో బంగ్లాదేశీ జిహాదీ చేతిలో అసువులు బాసిన అమాయక బంగ్లాదేశీ హిందూ మృతుల ఆత్మలు శాంతి కలగాలని కోరుతూ స్థానిక కార్గిల్ చౌరస్తాలో హిందూ ఐక్యవేదిక నాయకుల ఆధ్వర్యంలో క్రొవ్వొత్తులు వెలిగించి, రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. మన సాటి అమాయక హిందువులకు ధైర్యాన్ని అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాడవేణి నరేష్, చిరుమళ్ల ధనంజయ్, గజం రాజ్, చెట్పల్లి శంకర్, సంకు సుధాకర్, పోతుగంటి శ్రీనివాస్, బింగి వెంకటేష్, అమర్, రుద్ర శ్రీనివాస్ ఇందూరు సత్యం,రాచమడుగు శ్రీనివాస్, మాసం ప్రసాద్ , ఆంజనేయులు,కలాల సాయి చందు,దమ్మ సంతోష్, గోనెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కు అందజేత

భీమారం, ప్రభాతవార్త



భీమారం మండలంలోని రాగోజీపేట గ్రామానికి చెందిన కంటి లక్ష్మికి కల్యాణ లక్ష్మి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ రవి కిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందెల గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

బుగ్గారం ప్రభాతవార్త 13 డిసెంబర్ :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం సిరికొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త తొవిటి రవి 28 ఆగస్టు 2024 న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది పార్టీ సభ్యత్వం ద్వారా భీమా సౌకర్యాన్ని కార్యకర్తల కుటుంబాలకు రెండు లక్షల రూపాయల కొండంత అండ మారింది తిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2 లక్షల ఇన్సురెన్స్ చెక్కును మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుక్రవారం రవి భార్య లక్ష్మీ కి అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ చనిపోయిన కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సురెన్స్ చెక్కు కొండత భరోసా ఇస్తుందన్నారు. పార్టీ కార్యకర్త చనిపోతే రెండు లక్షల రూపాయల భీమా అందిస్తున్న ఏకైక పార్టీ దేశంలో తెరాస ఒక్కటే అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు

# మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 17వ వార్డు జాంభాగ్ లో శుక్రవారం 5 లక్షలతో డ్రైనేజీ స్లాబ్ , 5వ వార్డులో 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో ప్రతి వార్డు లో దాదాపు కోటి రూపాయలతో అభివృద్ధి పనులు చేసుకున్నాం..జగిత్యాల అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా...జగిత్యాల పట్టణం లో గత ఎమ్మెల్యే ఎన్నికల్లో కుల మతాలకు అతీతంగా ప్రతి వార్డు లో మెజారిటీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జగిత్యాల కాంట్రాక్టర్ ల 10 కోట్ల పాత బకాయిలు రాయికల్ 3 కోట్ల బకాయిలు విడుదల చేయటం జరిగింది.30 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి..ప్రజల భాగస్వామ్యం తో పట్టణం అభివృద్ధి.ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి.హైడ్రా ను ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నారు. ప్లాట్లు ,బఫర్ జోన్ల రక్షనకే హైడ్రాజగిత్యాల అభివృది లక్ష్యం గా పనిచేస్తాజగిత్యాల పట్టణం లో 30 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి ..ప్రజలకు మంచినీటి పథకాల స్కీం అమలు లో ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని సూచించారు. జగిత్యాల పరిసర ప్రాంతాలు అభివృద్ధి కి కృషి చేస్తా..ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి



నాగభూషణం,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ లు సిరికొండ పద్మ సింగారావు,గుగ్గిళ్ళ హరీష్, ఏతం అనిల్,ప్రభాత్ సింగ్ ఠాగూర్,చేట్పల్లి సుధాకర్,రచర్ల విజయ్,లవంగ రాజేందర్, ఎలగందుల రవి, క్యాతోజ్ గిరి,మహేష్, రామ్మోహన్ రావు,రంగు మహేష్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయి,కౌన్సిలర్ లు వంగాల రాము,నవీన్,రాము, నాయకులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కవితక్క అంటే అభివృది..కవితక్క అంటే ఆధ్యాత్మికత

### మాజీ జడ్పీ చైర్ పర్సన్
### దావ వసంత సురేష్

సారంగాపూర్ ప్రభాత వార్త:



కవితక్క అంటే అభివృద్ధి కవితక్క అంటే ఆధ్యాత్మికత అని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత అన్నారు మండలంలో నీ పెంబట్ల గ్రామంలో శుక్రవారం దుబ్బరాజరాజేశ్వర స్వామి దేవాలయానికి స్థానిక బిఆర్ఎస్ నేతలతో కలిసి దర్శించుకొన్నారు ప్రత్యేక పూజలు చేసారు, దేవాలయానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గతంలో నిజాంబాద్ పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్నప్పుడు 86 లక్షల నిధులతో గోపురం , కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయగా నిర్మాణ పనులను జిల్లా మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భక్తులకు కోరుకున్న వారికి కొంగుబంగారం లా ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం పెంబట్ల శ్రీ దుబ్బ రాజరాజేశ్వర స్వామి దేవాలయం,ఇలాంటి దేవాలయానికి కాంపౌండ్ వాల్ గోపురం లేదని స్థానిక నేతలు మాజీ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి 86 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని అన్నారు. నిర్మాణ పనులు వేగంగా జరిగి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వచ్చే మహాశివరాత్రి కల్లా భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.. అ బీర్పూర్ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి జగిత్యాల పట్టణంలోని గుట్ట రాజేశ్వర స్వామి దేవాలయానికి , కొండగట్టు ఆంజనేయ అంజన్న స్వామి దేవాలయాలకు కూడా నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ..కరోనా కష్టకాలంలో 81 రోజులు కొండగట్టులో హనుమాన్ చాలీసా పారాయణము చేసి తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు.కవితక్క అంటే అభివృద్ధి, కవితక్క అంటే ఆధ్యాత్మికత అని అన్నారు. ..ఇప్పుడున్న కొందరు నేతలు శిలాఫలకం మీద పేర్లకు మాత్రమే పరిమితమయ్యారని, జగిత్యాల జిల్లా అభివృద్ధి కుంటు పట్టిందని, మళ్లీ జగిత్యాలకు కవితక్క రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. ..ఆధ్యాత్మిక , అభివృద్ధి పనులు చేస్తున్న కవితక్క గారిపై ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తేలు రాజు, సారంగాపూర్ మాజీ పాక్స్ చైర్మన్ సత్యం రావు, మండల యువజన అధ్యక్షులు మదన్ సిలివేరి,ఒడ్నాల జగన్, అత్తినేని నరేష్, ఆకుల తిరుపతి, ఎండబెట్ల ప్రసాద్,సాంబారి,గంగాధర్,రమేష్,జలంధర్, అలీం, వేణు,బడివేణి రవి, బండారి వెంకటేష్ ,సుమన్ నాయక్, అరవింద గౌడ్, రవి గౌడ్,శ్రీను, సిగిరి రాజిరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

### జిల్లా యాదవ విద్యావంతుల కన్వీనర్, కోకన్వీనర్ ఎన్నిక

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామానికి చెందిన యాదవ కులస్తులు జగిత్యాల జిల్లా విద్యావంతుల పోరం జిల్లా కన్వీనర్ గా నరసింహులపల్లి గ్రామానికి చెందిన గొర్ల ప్రశాంత్ యాదవ్, మరియు కో కన్వీనర్ గా గొడుగు మధుసూదన్ ఎన్నికైనట్లు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యావంతుల పోరం రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ ద్వారా వీరి ఎన్నిక కాబడిందని వారికి నియమకపత్రాన్ని అందజేసి వారు ఎందుకు తక్షణమే ఆమల్లోకి వస్తుందని తెలియజేశారు. చిన్న గ్రామము మారుమూల పల్లెటూరు అయినా నర్సింహులపల్లి నుండి విద్యావంతుల పోరం లొ మంచి స్థాయిలో ఎన్నిక కాబడిన యువకులను మండల యాదవ కులస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డిఎంఈకి వినతి పత్రం అందజేత

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాలలో గురువారం రోజున జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో విధి నిర్వహణలో ఉన్నటువంటి హెడ్ నర్స్ సిస్టర్స్ యేసు పాటలు పెట్టుకుని డాన్సులు కోలాటం చేయడం జరిగింది వారి యొక్క ఉద్యోగ విధి నిర్వహణ మరిచి ప్రార్థన చేయడం ఆ ఆసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు వ్యాధిగ్రస్తులకు ఇబ్బంది కలిగే విధంగా అరవడం ఇలా డ్యూటీలో ఉండి కూడా ఇలా చేయడం తగదన్నారు.విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆధారాలతో ఫోటోలతో వీడియోలతో డిఎంఈ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షులు జిట్టవేని అరుణ్ కుమార్ జిల్లా సహ కార్యదర్శి సంతోష్ కుమార్ నగర ఉపాధ్యక్షులు రామచంద్రం కార్యదర్శి అల్లగట్ల పరంధాం పాల్గొన్నారు.

## సీఎం కప్ జిల్లా పోటీలకు ఎంపికైన చలిగల్ విద్యార్థులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామం చలిగల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 11 నుండి 13 వరకు జగిత్యాల వివేకానంద మినీ స్టేడియంలో జరిగిన సీఎం కప్ మండల స్థాయి పోటీలలో పాల్గొని వాలీబాల్ ద్వితీయ స్థానం కబడ్డీ ద్వితీయ స్థానం కోకో ప్రథమ స్థానం సాధించారు అథ్లెటిక్స్ విభాగంలో కౌశిక్ అక్షయ అప్సర గౌతమ్ హరిణి విష్ణు లు బహుమతులు సాధించారు ఈనెల 16 నుండి 21 వరకు జగిత్యాల మినీ స్టేడియంలో జరగనున్న జిల్లాస్థాయి సీఎం కప్ టోర్నమెంట్లో పాల్గొను జగిత్యాల మండల వాలీబాల్ జట్టుకు గమ్య సంజన హరిణి సిరిన్ మిత్ర గీతిక బాలుర వాలీబాల్ కు రాజేష్ కోకో జట్టుకు అక్షయ నిచిత పూర్విక అనుప్రియ గౌతమ్ కౌశిక్ కబడ్డీలో రక్షిత సాత్విక్యా సంజన సిరిన్ మిత్రలు ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతా దేవి తెలిపారు పాఠశాల చైర్మన్ నీరటి సుకన్య ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను పిడి వెంకటలక్ష్మిని అభినందించారు

## విజయవంతంగా ఒకే రోజు 50 ఎన్.ఏస్.వి.కుటుంబనీయంత్రణ ఆపరేషన్లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జె.ఎస్.రామ్ వెల్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పురుషులకు చేసే ఎన్. ఎస్. వి. శాశ్వత కుటుంబ నియంత్రణం పద్ధతిలో, ఈ ఒక్కరోజే విజయవంతంగా 50 ఆపరేషన్ చేసినట్లు ఎం ఎస్ వి సర్జన్ డాక్టర్ యాకూబ్ పాషా తెలియజేశారు. ప్రజల్లో కుటుంబ నియంత్రణ ఆవశ్యక గురించి అవగాహన కలిగించి, వారు ఈ అవకాశాన్ని వినియోగించు కొనేలా ప్రేరణ కలిగించి క్యాంపును విజయవంతం చేయడానికి, క్యాంపు నిర్వహణలో సహకరించిన అందరికీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ అభినందనలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి వైద్యాధికారి డా. చైతన్య రాణి డా. రవిశంకర్ పాల్గొన్నారు



# జగిత్యాల వార్త

## కళ్యాణ లక్ష్మి చెక్కును అందించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామానికి చెందిన చెట్లపల్లి నాగరాజు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 100116/ రూపాయల విలువగల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్లో అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు పులిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పరిశోధన స్థానంలో వజ్రోత్సవాలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాసలో గల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ పరిశోధన స్థానం వజ్రోత్సవాల కార్యక్రమానికి హాజరైన జగిత్యాల డాక్టర్ సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్ళ ను పరిశీలించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి ఉత్తమ రైతులను సత్కరించిన విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఏడిఆర్ రఘురాం శ్రీనివాస్ భాస్కర్ రెడ్డి సత్య ప్రసాద్ కోటేశ్వర రావు అధ్యాపకులు రైతులు విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ పాఠశాల సందర్శన

ప్రభాత వార్త కొడిమ్యాల:



కొడిమ్యాల మండలంలోని సంద్రాలపల్లి గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జగిత్యాల విద్యా శాఖ ఫైనాన్స్ అధికారి రమేష్ కుమార్ సందర్శించి, పాఠశాల సరుకుల గది, వంట గది, డార్మేటరీ పరిశీలించి విద్యార్థులకు వులెన్ బ్లాంకెట్స్ ఎఫ్.ఏ.ఒ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి బి. లావణ్య సి ఆర్ టి ఎస్ సుగుణ, రమాదేవి, రజిని, గంగజల, లావణ్య, పద్మ పాల్గొన్నారు.

# దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ మోహన్**

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త



శుక్రవారం డ్రై డే పురస్కరించుకొని 12వార్డులో దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే చేయడాన్ని మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లడాన్నిమున్సిపల్ కమిషనర్ మోహన్ పరిశీలించారు మరియు వన మహోత్సవములో భాగంగా నేషనల్ హైవే లో ఉన్నటువంటి శాస్త్రి చౌరస్తాలో నాటిన మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు పట్టడాన్ని పరిశీలించినారు కమిషనర్ గ మాట్లాడుతూ 12వ వార్డులలో దోమల నివారణ కొరకు యాంటీ లార్వా స్ప్రే మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నామని తెలిపినారు ప్రజలు మీ ఇళ్లలో ఉన్న కుండీలలో నీరు నింపి వాడకుండా పెట్టకండి అలా ఉంచితే ఆ నీటిలో ఆంటీ లార్వా తయారై డెంగ్యూ వ్యాధులు రావచ్చును ప్రజలందరూ మీ ఇళ్లలో ఉన్నటువంటి కుండీలలో నిల్వ ఉన్న నీటిని మూడు రోజులకు ఒకసారి తొలగించాలని తెలిపినారు అనివార్డులలో ఫాగింగ్ చేయించబడుతుందని తెలిపినారు వన మహోత్సవంలో భాగంగా శాస్త్రి చౌరస్తాలో నాటిన మొక్కలకు ప్రతిరోజు ట్యాంకర్ ద్వారా నీరు పట్టడం జరుగుతుందని తెలిపారు హరితహారం సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ డివైడర్లపై పిచ్చి గడ్డిని ఎప్పటికప్పుడు గడ్డి తొలగించాలని మొక్కలకు ప్రతిరోజు నీరు పట్టవలెనని తెలిపారు చెత్తను బయటపడేయకుండా మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం నరసయ్య పాల్గొన్నారు

## ఓసిపి 3లో వార్షిక రక్షణ పక్షోత్సవాలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3లో 55వ రక్షణ పక్షోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రోగ్రాం కన్వీనర్, జిఎం ఎక్స్‌ప్లోజివ్స్ క్వాలిటీ మెనేజెంట్ ఆర్జీ రీజియన్ బి.బైద్యా, ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు ప్రతీ సంవత్సరం మనం మరిచిపోకుండా గుర్తు చేసే ఒక సమీక్ష లాంటిదని అన్నారు. రక్షణ సూత్రాలు పాటించడం ద్వారా మాత్రమే మెరుగైన ఉత్పత్తి సాధించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉద్యోగులు ప్రదర్శించి నాటిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అధికారుల సంఘం ప్రతినిధి నర్సింహులు, టీం సభ్యులు, అధికారులు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యం సాధించాలి

**- సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యం సాధించాలని సింగరేణి ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర రావు అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో శుక్రవారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని నిర్వహించారు. జిఎం నరేంద్ర సుధాకర రావు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించడానికి కృషి చేయాలని, ఉత్పత్తి వ్యవయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంని, ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వ్యవయాన్ని తగ్గించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైవి.రావు, డిటి రావు, జి.వెంకటస్వామి, అధికారులు వైవి.శేఖర బాబు, జి.రఘుపతి, పి.శ్రీనివాసులు, కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, జె.రాజశేఖర్, ఉదయ్ భాస్కర్, ఉదయ్ హరిజన్, వి.సునీల్ ప్రసాద్, సాయికృష్ణ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి 5 లక్షల చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



విద్యుత్ ఘాతంతో మరణించిన కుటుంబానికి 5 లక్షల భీమా చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే విజయరమణ రావు చెక్కును అందించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట గ్రామానికి చెందిన కాటం శ్రీనివాస్ విద్యుత్ షాక్ తో మరణించడంతో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ ద్వారా 5 లక్షల రూపాయల భీమా చెక్కును శ్రీనివాస్ సతీమణి రమాదేవి కి విద్యుత్ శాఖ అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సారయ్య గౌడ్, ప్రేమ్ సాగర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎ. డి, విద్యుత్ శాఖ అధికారులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన కాంట్రాక్ట్ ఉద్యోగస్తులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారి నివాసం ఇందిరా భవన్ లో సమగ్ర శిక్షా లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేసి పే స్కేల్ అమలు చేసే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారిని కోరారుసానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు మీ సమస్యలను సీఎం గారి దృష్టికి తీసుకెళ్లి మీకు న్యాయం జరిగేల కృషి చేస్తానని తెలిపారు..

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

**జాయింట్ కలెక్టర్ డి.వేణు**

రామగిరి ప్రభాతవార్త:

కేజీబీవీ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జాయింట్ కలెక్టర్ డి వేణు అన్నారు.మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను శుక్రవారం జాయింట్ కలెక్టర్ డి వేణు,మండల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ తో కలిసి ఆకస్మికంగా తనికి నిర్వహించారు.విద్యార్థులకు వండి పెట్టే రోజూ వారి మెనూ ను పరిశీలించి,వంట వండే వారిని విద్యార్థులకు మెనూ ప్రకారం వండి పెట్టాలని సూచించారు. అదేవిధంగా స్టోర్ రూమ్ లో ఉన్న సరుకులను పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు.వారివెంట ఎంపీడీవో శైలజా రాణి, ఎమ్మార్వో, ఎంపీ ఓ, ఎంఈఓ లు ఉన్నారు



మెట్‌పల్లి వార్త

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

మెట్‌పల్లి టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలో శుక్రవారం కేరళ గురుస్వామి సంజీవ నంభుద్రి మలయాళ స్వామి కరకములఛె అయ్యప్ప మల స్వీకరించిన మాడిశేటి నవీన్ చే పఢీపుజా నిర్వహించారు.మొదట కలశ స్థాపన నిర్వహించి గణపతి పూజ సుబ్రమణ్య స్వామి పూజ అంతరం అయ్యప్ప స్వామి పూజ నిర్వహించారు ఆలయాన్ని వివిధ రకాల పులా తో అలంకరించారు కేరళ సంజీవ నంభుద్రి గురుస్వామి తాంత్రిక పద్ధతి లో పడి పూజ నిర్వహించారు పదు నెటఅంబఢీని ని పూలతో అలంకరించి పూజలు నిర్వహించి వెలిగించారు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురు స్వాములు మాజీ ఎం ల్ ఏ విద్యాసాగర్ రావ్ టి ఫి సి సి డేలిగేట్ సుజిత్ రావ్ ఏ ఎం సి చేర్మెన్ కున గోవర్ధన్,మంత్రి అంజయ్య గంగుల వివేక్ ప్రవీణ్ బషేట్టి హరీశ్ పాల్గొ న్నారు

## ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో డీఎస్పీ,సిఐలకు సన్మానం

మెట్పల్లి అర్బన్ ప్రభాతవా ర్త



మెట్ పల్లి పట్టణం లోని ఓ ప్రైవేట్ పాఠశాల చదువుతూ హాస్టల్ నుంచి తన స్నేహితులను కలిసి వస్తానని చెప్పి వెళ్లిన విద్యార్థిని నీ క్షేమంగా ఇంటికి చేర్చిన పోలీస్ అధికారులను డీఎస్పీ రాములు ను సీఐ నిరంజన్ రెడ్డి లను ప్రైవేటు పాఠశాల యాజమాన్యం (ట్రస్మ ) ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పాఠశాల యాజమాన్యం, తల్లి తండ్రులకి తెలుపడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు తీసుకున్న 24 గంటల్లో విద్యార్థిని తల్లి తండ్రుల వద్దకి చేర్చినందున అందరు సంతోషం వ్యక్తం చేశారు ఈ సన్మాన కార్యక్రమంలో ఎన్నమనేని వెంకట రామారావు, దొంతుల రాజకుమార్ బుర్ర ప్రసాద్ గౌడ్, పుల్ల ప్రదీప్ గౌడ్, విబి మహర్షి,గంగారెడ్డి, రాజు, ఏలేటి ముత్తయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఉచిత పంపిణి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



డిగ్రీ కళాశాల మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ నోట్స్ ఉచిత పంపిణీని సీనియర్ ఆంగ్ల అధ్యాపకులు హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థా పకులు ధనపురి సాగర్ తయారుచేసిన నోట్స్ ను శ్రీవాణి డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారని శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాలల ప్రిన్సిపల్ కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ధనపురి సాగర్ మాట్లాడుతూ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి నోట్స్ ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని ప్రతి కళాశాలలో ఉచితంగా అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా శ్రీవాణి విద్యార్థులకు అందజేశామన్నారు.

# 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ధర్మం గెలిచింది

**- రమేష్ బాబుది లా మేకర్ చరిత్ర కాదు... లా బ్రేకర్ చరిత్ర**
**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబుపై తాను 15 ఏళ్ల పాటు చేసిన సుదీర్ఘ పోరాటంలో ధర్మం గెలిచిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా తాను చేసిన ధర్మ పోరాటంలో తనకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి ముందుగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనకు తెలిసి ప్రపంచ చరిత్రలోనే ఇలాంటి కేసు నమోదు కాలేదని అన్నారు. రమేష్‌బాబుది లా మేకర్ చరిత్ర కాదని, లా బ్రేకర్ చరిత్రని అన్నారు. హైకోర్టు తీర్పు ఇచ్చి ఇంత జరిగిన తీర్పు హేతుబద్ధంగా లేదని, తనను నిరాశపరించిందని మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు అంటున్నాడని, తాను ఇప్పటికీ ముమ్మాటికీ భారత దేశ పౌరుడనని చెప్పుకుంటున్నాడని, రమేష్ బాబు జర్మనీ పౌరుడని నిరూపించబడిందని, అయినప్పటికీ ఆయన ఇంకా ఎందుకు బుకాయిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు. తాను చేసిన పోరాటం వల్ల 2013లో రమేష్‌బాబు భారత దేశ పౌరసత్వం తీసుకున్నాడని, రమేష్ బాబు ఏనాడు పౌరసత్వం తీసుకున్నాడో ఆనాడే తాను నైతకంగా గెలిచానని అన్నారు. రమేష్‌బాబు జర్మనీని ప్రేమిస్తూ భారత దేశాన్ని, వేములవాడ నియోజక వర్గ ప్రజలను మోసం చేశాడని అన్నారు. 2013 నుంచి 2023 వరకు ఆయన ఓసిఐ కార్డు కలిగి ఉన్న మాట నిజం కాదా అని ప్రశ్నించారు. 2019లో మళ్లీ ఒకసారి జర్మనీలోని బెర్లిన్‌లో ఓసిఐ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నాడని, ఇక్కడ ఎమ్మెల్యే అని చెబుతూ అక్కడ ప్రొఫెసర్ అని చెప్పుకున్నాడని అన్నారు. నాలుగు సార్లు గెలిపించిన నియోజక వర్గ ప్రజలను మోసం చేసి



అడ్డంగా దొరికిపోయిన దొంగ, తండ్రి చాటు బిడ్డగా నియోజక వర్గ ప్రజలను మోసం చేసి గెలిచిన వ్యక్తి రమేష్‌బాబని ఘాటుగా విమర్శించారు. కానీ ఈసారి ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన తాను ఇప్పటికే 750 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టానని అన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌తో కలికోట సూరమ్మ చెరువు, మరిపల్లి రిజర్వాయర్ పనులు మొదలై కొనసాగుతున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తనను ఎన్నో అవమానాలు, అవహేళనలు చేసిన నీవు ఇప్పుడు ఏమి సాధించావో చెప్పాలని ప్రశ్నించారు. రమేష్‌బాబు కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు వలన దేశంలో ఇలాంటి తప్పు చేయడానికి భయపడతారని అన్నారు.




## జిల్లా పిఈటిప టీఎస్ కార్యవర్గ ఎన్నిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా పిఈటిప టిఎస్ అధ్యక్షుడిగా అనిల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం మినీ స్టేడియంలో జరిగిన జిల్లా ఎన్నికలలోరాజన్న సిరిసిల్ల జిల్లా పి ఈ టి ఏ టి ఎస్ అధ్యక్షుడు బి. అనిల్ ,ప్రధాన కార్యదర్శి దేవి డ్సన్, కోశాధికారి పంతం ప్రభాకర్, ఉపాధ్యక్షులు ఎం ఏ హమీద్ ఖాన్,సహాయ కార్యదర్శి బి సంతోష్, నిది ఎస్.కె, అజయ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ సభ్యులను వ్యాయామ ఉపా ధ్యాయులు సంపత్ రావు, దేవత ప్రభాకర్, సానా బాబు, జ్యోతి, మానస, అక్బర్,సాబీర్ శుభాకాంక్షలు తెలిపారు.

## టిజి పిఈటిప నూతన అధ్యక్ష కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా టీజీపీ ఈపీఎఫ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా రవికుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి శ్రీనివాస్ ,కోశాధికారిగా తడకల శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షుడు రాజు, నరేష్ ,సంధ్యారాణి జాయింట్ సెక్రెటరీ ఎ.రాజశేఖర్, కె.రజితరెడ్డి, జి.రాధారాణి కార్యదర్శులు గా బి. పర్శారాములు, ఎల్. రమేష్, ఏం. దీపరాణి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్,ఎల్.విజయ,ద్తి.భానురేఖ, పి.సుజాత,దివ్య,పి. అనిత ,వనిత, సునంద,స్రవంతి లను నియమించారు.

## రైతులకు న్యాయమైన విత్తనాల అందించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ కోరారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి ఫెర్టిలైజర్స్ షాపు డీలర్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. డీలర్స్ రోజు వారి అమ్మకాల స్టాక్ రిజిస్టర్ వివరాలు సక్రమంగా నమో చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన ఎరువులు యూరియా, డిఏపి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎరువుల విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అందుబాటులో ఉండే విధంగా డీలర్లు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గుర్తింపు ఉన్న డీలర్స్ షాపులలో మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాల్సిందిగా రైతులను కోరారు. సమావేశంలో వ్యవసాయ అధికారులతో పాటు పలువురు మండలానికి చెందిన డీలర్లు పాల్గొన్నారు.

## నగదు పురస్కారం అందించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

15 సిమెంట్ బస్తాలను దొంగతనంగా తరలిస్తుండగా కాపు కాసి పట్టుకున్న సింగరేణి సెక్యూరిటీ గారు నీలం రవిని ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య జిఎం ఛాంబర్‌లో శుక్రవారం అభినందించి, నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ నెల 9న ఒక ట్రాలీలో సింగరేణి సంస్థకు సంబంధించిన 15 సిమెంట్ బస్తాలతో హనుమాన్ నగర్ వైపు వెళ్లడం గమనించి సెక్యూరిటీ గార్డు నీలం రవి పట్టుకొని ట్రాలీ, సిమెంట్ బస్తాలను గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారని, సిమెంట్ బస్తాల విలువ 5వేల రూపాయలుంటుందని, సంస్థ ఆస్తులను పరిరక్షించడం అభినందనీయమని, దీన్ని స్ఫూర్తిగా తీసుకొని సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వహించాలని జిఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, సిబ్బంది సదయ్య, కనుకుంట్ల శంకర్, ఉద్యోగులున్నారు.



## టీబీ వ్యాధి పై శిక్షణ

తంగళ్ళపల్లి,డిసెంబర్ 13,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ఆధ్వర్యంలో టీబి అలర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ద్వారా టీబీ వ్యాధిపై ఆశాలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ స్నేహ మాట్లాడుతూ టీబీ వ్యాది పై తీసుకోవలసిన జాగ్రత్తలు,వ్యాధి లక్షణాలు,టీబీ వ్యాధిపై తీసుకునే అవగాహన కార్యక్రమాలు శిక్షణ తరగతుల ద్వారా ఆశాలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.గ్రామసభ, సానిటేషన్,అంగన్వాడీ సమావేశాలలో పాల్గొనే ప్రజలకు టీబీ వ్యాధి గురించి చైతన్య పరచి, సమాజంలో టీబీ వ్యాధిని నిర్మూలించాలనే లక్ష్యంతో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.అనంతరం సబ్ సెంటర్ కు ఇద్దరు చొప్పున మొత్తం 22 మందిని టీబి చాంపియన్ లు గా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ గోపాల్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ,నేరెళ్ల వైద్యాధికారి డాక్టరు రేఖ,చీర్లవంచ వైద్యాధికారి డాక్టరు రామకృష్ణ,ఇంప్లిమెంటేషన్ లీడ్ అధికారి వాసవాచారి, శ్రీనివాస్,వైద్య సిబ్బంది,ఆశాలు, తదితరులు పాల్గొన్నారు..

## రైతులకు అందుబాటులో ఎరువులు ఉంచాలి

**- మండల వ్యవసాయాధికారి సందీప్**

కోనరావుపేట, ప్రభాతవార్త.



రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయాధికారి సందీప్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఎరువుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్లు రైతులకు ఇబ్బందులు రాకుండా ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. డీలర్లకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఎరువులు విక్రయించే సమయంలో రైతుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నూతన పాలకవర్గానికి సన్మానం

తంగళ్ళపల్లి,డిసెంబర్ 13,ప్రభాతవార్త:



ఎస్ ఎస్ కేబుల్, ఎస్ ఎస్ సి నెట్ వర్క్ యాజమాన్యం ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి నూతన ప్రెస్ క్లబ్ పాలకవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మేనేజర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపై ఎప్పుడూ పోరాడుతూ వారికి అండగా నిలిచేది విలేకరులే అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రణయ్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ పాలకవర్గాన్ని సత్కరించిన ఎస్ ఎస్ కేబుల్,ఎస్ఎస్సి నెట్వర్క్ యాజమాన్యం కూర అంజిరెడ్డి, పుర్మాని రామలింగారెడ్డి,మేనేజర్ ప్రశాంత్ లకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ద్వారకా ఫర్నిచర్ యజమాని చెన్నమనేని ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు సుద్దాల శ్రీనివాస్,బాలసాని శ్రీనివాస్ లు ప్రెస్ క్లబ్ పాలకవర్గానికి ఘనంగా మెమొంటో ఇచ్చి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆసాని శ్రీకాంత్ రెడ్డి,చందు,సంతోష్,గణేష్,ప్రశాంత్ తదితరులున్నారు.

## ఆయిల్ ఫామ్ పంటపై రైతులకు అవగాహన

ప్రభాతవార్త ఎలిగేడు

రైతులు వరి కాకుండా పెట్టుబడి తక్కువ దిగుబడి ఎక్కువ పంటలపై దృష్టి పెట్టాలని ఎలిగేడు వ్యవసాయ అధికారి ఉమాపతి అన్నారు శుక్రవారం ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామంలోని రైతులకు ఆయిల్ ఫాం పంటపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు కొప్పెర రామ్ రెడ్డి రెండెకరాల 20 గుంటలు కొప్పెర లక్ష్మి రాజమ్మ రెండెకరాల 20 గుంటలు కొప్పెర రాజేశ్వర్ రెడ్డి రెండెకరాల 30 గుంటలు కొప్పెర స్వప్న ఎకరం వేల్పుల కొమరయ్య ఎకరం మొత్తం తొమ్మిది ఎకరాల ఆయిల్ ఫామ్ పంటకు డి డి లు కట్టించినట్లు తెలిపారు

# కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం

## మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయ



**మానకొండూర్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వమని, బడుగు బలహీన వర్గాల పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ , కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సంవత్సరాల తరబడి వేచి చూసేవారని, ప్రజా ప్రభుత్వంలో లబ్ధిదారులకు త్వరగతిన చెక్కులు అందించడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు కానీ చెక్కులను ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసి లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. మండలంలోని 53 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 14.10 లక్షల రూపాయలు, అలాగే 63 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా రూ. 63.07 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులలో లక్షలు ఖర్చు చేసి సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకునే బదులు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందడం ద్వారా ఎల్ఓసి పొందవచ్చని సూచించారు. తాసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వి. వరలక్ష్మి, మానకొండూర్ ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నంద గిరి రవీంద్ర చారి, మండల యూత్ అధ్యక్షులు కొండ్ర సురేష్, కనకం అశోక్, నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, వాళ అం జుత్ రావు,జీడి శ్యామ్ సుందర్, వరహాలచారి, గూడాల మహేందర్ గౌడ్, బొంగాని సునీల్ గౌడ్, చలిగంటి సంపత్,ప్రేమ్ కుమార్, మాశం రామకృష్ణ, కనకం కుమార్, తాళ్లపల్లి నరేష్ గౌడ్, ముక్కెర సతీష్, రాపాక సుభాష్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎస్ ఎల్ గౌడ్, ఎడ్ల శ్రీధర్, దూలం దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు




**కరీంనగర్ రూరల్, ప్రభా తవార్త:** కొత్తపల్లి మండల స్థాయి సీఎం కప్ 2024 బాలుర విభాగంలో కబడ్డీ కోకో వాలీబాల్ అథ్లెటిక్స్ ఫుట్బాల్ యోగ క్రీడాంశాల్లో టోర్నమెంట్ కం సెలెక్షన్స్ ఆల్ఫో ర్స్ ఈ టెక్నో స్కూలు కొత్తపల్లి లో నిర్వహించారు. ఏడు గ్రామాల నుండి సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు గెలుపొందిన జట్లకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మెడల్స్, మేమొంటోలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయి దేశ స్థాయిలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా ఎంఈవో అబ్దుల్ అజీం వ్యవహరించారు.విశిష్ట అతిథులుగా ఆల్ఫోర్స్ చైర్మన్ వి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎల్ వెంకటరమణ, బి శ్రీనివాస్, ఏ శ్రీనివాస్, ఈ హరీష్ ,ఎస్ సందీప్ సింగ్,రవి, ఇంద్రజిత్ సింగ్ ,లింగన్న, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు గిన్నె లక్ష్మణ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తెలిపారు.

# నేటి నుండి జ్ఞాన సరస్వతి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**ఈనెల 14 నుండి 16 వరకు ఉత్సవాలు**

**15న సాయంత్రం కళ్యాణ మహోత్సవం**

**ఘనంగా ఏర్పాట్లు**



**చొప్పదండి ప్రభాతవార్త :** చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ అర్చకులు నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఈనెల 14 నుండి 16 వరకు ఉత్సవాలను నిర్వహించేతందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు తెలంగాణ రాష్ట్రంలో చొప్పదండి పట్టణంలో ఉన్న జ్ఞాన సరస్వతి దేవాలయం నాలుగో దేవాలయంగా నిలుస్తున్నది ఇక్కడ జ్ఞాన సరస్వతి మాత తో పాటు లక్ష్మీదేవి లలితా దేవి దేవుళ్ళు ఉన్నాయి శక్తిపీఠంగా ఉండి భక్తులకు కోరిన కోరికలను తీర్చే కొంగుబంగారంగా చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయం నిలుస్తున్నది ఆలయం బయట వినాయక మండపం పంచముఖ ఆంజనేయస్వామి మండపాలు ఉన్నాయి దాని బయట మానసా దేవి సుబ్రహ్మణ్యస్వామిలు కొలువై ఉన్నారు ఈనెల 14న ఉదయము జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ట్రస్మా ఆధ్వర్యంలో అమ్మవారి శోభాయాత్ర నిర్వహిస్తారు ఈ శోభయాత్ర జ్ఞాన సరస్వతి ఆలయము నుండి ప్రారంభమై తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా పోలీస్ స్టేషన్ పోస్ట్ ఆఫీస్ శ్రీ రామ ఫంక్షన్ హాల్ నుండి కొత్త బస్టాండుకు చేరుకొని ఆలయానికి చేరుకుంటుంది. అనంతరం ఆలయంలో విశ్వక్సేన విధి వాసుద గేవ పుణ్య హవాచన విధి అంకురారోపణ విధి అగ్ని ప్రతిష్ట సాయంత్రం ద్వాజారోహణము సర్వత్ దేవతా ఆహ్వానము సర్వ దైవిక హోమము బలిహరణం తీర్థప్రసాద వితరణ ఉంటుంది 15 ఆదివారం రోజున సాయంత్ర ము 6 గంటల 35 నిమిషాలకు శ్రీ లక్ష్మీ నారాయణ వాణి హిరణ్య గర్భ కళ్యాణ మహోత్స వము నిర్వహిస్తారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుంది ఈ మూడు రోజుల కార్యక్రమాలు వేద పండితులు జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహనాచార్యులు శ్రీ భాష్యం నవీన్ కుమార్ చార్యులతో కార్యక్రమాలను నిర్వహిస్తారు చొప్పదండి మండలం తో పాటు పలు జిల్లాల నుండి భక్తులు ఈ బ్రహ్మోత్సవాలకు హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలను తీసుకున్నామని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు

## జర్నలిస్ట్ అనిల్ కుమార్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** తెలంగాణ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (టీయూజెడబ్ల్యూ) కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన తిమ్మాపూర్ మండలం అలుగునూర్ గ్రామానికి చెందిన సిరిసిల్ల అనిల్ కుమార్ ను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం మండల కేంద్రం లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ అనిల్ కుమార్ కు శాలువాతో సన్మానించారు. ఈనెల 11వ తేదీన ఎల్ఎండీ కాలనీలో శ్రీ తాపాల లక్ష్మినర్సింహస్వామి దేవస్థానం ఫంక్షన్ హాల్‌లో జరిగిన యూనియన్ ఎన్నికల్లో అనిల్ కుమార్ జిల్లా ఈసీ మెంబర్‌గా ఘన విజయం సాధించడంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనిల్ కుమార్ ను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడతానని ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ ప్రెస్ క్లబ్ బాధ్యులు, మండల విలేకరులతోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం పోస్టర్ ఆవిష్కరణ

**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండల కేంద్రంలో ఈనెల 19న నిర్వహించే ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ధర్మ యుద్ధం బహిరంగ సభకి రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ హాజరవుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు, ఈ మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, మల్యాల అంగడి బజార్ వద్ద శుక్రవారం ధర్మ యుద్ధం పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు, కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కన్వీనర్ శివ, జిల్లా కమిటీ సభ్యులు ప్రణీత్ ,మండల కమిటీ సభ్యులు మనోజ్, లక్ష్మీరాజం ,నవీన్, జలీల్ ,కరీం అజయ్ ,నరేష్, అనుదీప్, గంగరాజన్ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చొప్పదండి ప్రభాతవార్త:**చొప్పదండి పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు శనివారం రోజున సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ ఉన్నందున ఉదయం 10 నుండి 12 గంటల వరకు మండలంలో కరెంటు నిలిపి వేయబడుతుందని తెలిపారు విద్యుత్ వినియోదారులు గమనించి సహకరించాలని కోరారు

## ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంట్ బహూకరణ



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంటును బహూకరించారు ఈ మేరకు పట్టణానికి చెందిన సిరిపురం రమ రాజేందర్ దంపతుల కుమారుడు రామ్మూర్తి 60 వేల విలువైన ఆరో ప్లాంటును పాఠశాలకు బహుకరించారు ఇప్పనపల్లి సాంబయ్య కుటుంబ సభ్యులు అమరికలో ఉండడంతో వీరు పాఠశాల పరిస్థితిని వారికి వివరించగా ఇప్పనపల్లి సాంబయ్య ప్రోద్భలంతో వారు ఈ ఆరోప్లాంటును బహుకరించారు సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని అందుకోసమే ఆరో ప్లాంటును అందజేశామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మల్యాల,ప్రభాతవార్త:**మల్యాలమండలంలోని మల్యాల,తకలపల్లి, రాంపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఫీ డర్లకు మరమ్మతు పనులు చేపడుతున్నందున ఈనెల 14న శనివారం మధ్యాహ్నం 2: 30 నుండి 4:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మల్యాల ఏఈ దయానంద్, రామన్నపేట ఏఈ శ్రీనివాస్ తెలిపారు, ఆయా విద్యుత్తు ఫీడర్ల మరమ్మత్తు కారణంగా మల్యాల, ముత్యంపేట, రాజారామ్ ,నూకపల్లి, తక్కలపల్లి ,మేడమ్ పల్లి, మానాల, రాంపూర్, ఓబులాపూర్ వడ్డెర కాలనీ, పోతారం ,రాజారం విద్యుత్ సరఫరా నిలిపి వేయ పడుతుం దని , విద్యుత్ అంతరా యా నికి వినియోగదారులు సహకరించాలని వారు కోరారు

# "ఆరోగ్య మహిళ" పరీక్షలు పూర్తి చేయాలి

## "శుక్రవారం సభ"లో కలెక్టర్ పమేలా సత్పతి






**కరీంనగర్,ప్రభాతవార్త :** జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ కార్యక్రమం నగరంలోని లక్ష్మీ నగర్‌లో గల కె.ఈ.ఎస్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని మెడికల్ ఆఫీసర్లు ఆరోగ్య మహిళ కార్యక్రమంపై దృష్టి పెట్టాలని అన్నారు. వారి కేంద్రం పరిధిలో గల మహిళలందరికీ వైద్య పరీక్షలు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా సుమారు రూ.50 వేలు ఖరీదు చేసే 54 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ పరీక్షల్లో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు. గర్భిణీలకు నాలుగు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి అని సూచించారు. ఈ పరీక్షల వల్ల గర్భస్థ శిశువు, గర్భిణీ ఆరోగ్యం పూర్తిస్థాయిలో అంచనా వేయవచ్చని, ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ప్రతి మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో నాలుగు ఏ.ఎన్.సి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాత్రమే పనిచేస్తాయని, లాభాపేక్ష ఉండదని తెలిపారు. ప్రైవేటుకు ధీటుగా బోధన అందిస్తున్న అంగన్వాడిలో పిల్లలను చేర్పించాలని సూచించారు. మహిళలు ఆకుకూరలు, కూరగాయలు పండ్లతో కూడిన సమతుల ఆహారాన్ని భుజించాలని అన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ప్రభుత్వ సేవలపై మహిళలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో శుక్రవారం సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ ఆధారంగా ఎంపికైన నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నారని, వీరి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబమంతా ఆరోగ్యంగా ఉంటుందని, ఆరోగ్య మహిళ క్లినిక్ లో వారు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, అడిషనల్ డి.ఎం.హెచ్. ఓ సాజిదా, కార్పొరేటర్ స్వప్న, డిసిపిఓ పర్వీన్, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, సఖి అడ్మిన్ లక్ష్మి పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యార్థినీ బాక్సింగ్ పోటీకి ఎంపిక



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త;** కరీం నగర్ ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళా శాలకు చెందిన ఎం.ఎస్సి (న్యూట్రిషన్, డైటెటిక్స్) ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కేజియా హేమీమా ప్రతిష్ఠాత్మకమైన ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి బాక్సింగ్ పోటీకి ఎంపిక కావడం గర్వంగా ఉందని కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఈ విషయాన్ని వెల్లడించారు.. ఈ పోటీలు 2024 నవంబర్ 18 నుండి నవంబర్ 24 వరకు శాతవాహన యూనివర్సిటీ కరీంనగర్ లో జరిగిన బాక్సింగ్ పోటీలలో విజేతగా నిలిచి ఇప్పుడు సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి తెలంగాణ నుండి పంజాబ్‌లో జరిగే పోటీలకు హాజరు అవుతుందని తెలిపారు. కేజియా హేమిమా అంకితభావం, పట్టుదల, కఠిన శ్రమతో ఈ ఘనత సాధించదానికి కళాశాల అన్ని రకాలుగా సహకరిస్తుందని చెప్పారు. ఈ విజయం ద్వారా ఆమె ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. క్రీడా రంగంలో ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు దక్కించుకుంటున్న ఈ గుర్తింపు, విద్యా , క్రీడా రంగాలలో స్ఫూర్తిదాయకంగా నిలిచేలా చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి పాటు ప్రిన్సిపల్, ఫిజికల్ డైరెక్టర్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## లీజు టెండర్‌ను రద్దు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉన్న ఇండోర్ బ్యాట్మెంటన్, స్కేటింగ్ కోర్టులు లీజుకు ఇవ్వడానికి టెండర్ నోటీస్ ఇవ్వడం సరికాదని, వెంటనే టెండర్ ఉపసంహరించుకోవాలని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజున ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి క్రీడాకారులను ప్రోత్సహించుటకు అంబేద్కర్ స్టేడియంలో ఇండోర్ స్టేడియాన్ని, స్కేటింగ్ కోర్టును నిర్మించారని, ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ ఇస్తే నిరుపేద క్రీడాకారులు క్రీడకు దూరమవుతారని అన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు టెండర్ ఇవ్వకుండా టెండర్ నోటిస్ రద్దుచేసి ప్రభుత్వ నేతృత్వంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. శారీరక దారుఢ్యానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని అలాంటి క్రీడలను కూడా ప్రభుత్వం వ్యాపారంగా చూడకుండా పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు క్రీడలను ప్రోత్సహించేందుకు వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తుంటే ఇక్కడ మాత్రం బ్యాడ్మింటన్, స్కేటింగ్ కోర్టులను ప్రైవేటు వ్యక్తులకు లీజుకి ఇవ్వాలని నోటీసు జారీ చేయడం విచారకరమన్నారు. ప్రభుత్వమే బ్యాడ్మింటన్, స్కేటింగ్ కోర్టులను నిర్వహించి పేద క్రీడాకారులను ఆదుకోవాలన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి లీజు టెండర్ను రద్దు చేయించాలన్నారు. క్రీడాకారులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వంపై ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం క్రీడ పోటీలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** గ్రామీణ యువత క్రీడాకారులలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు దోహదపడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ వి జనార్ధన్ రావు అన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్న జిల్లా స్థాయి సీఎం క్రీడలలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులతో క్రీడల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయికి అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ క్రీడల్లో గ్రామస్థాయి క్రీడాకారులు ఎక్కువమంది పాల్గొంటున్నారన్నారు. ఈనెల 16 నుంచి 21వ తేదీ వరకు దాదాపు 30 క్రీడాంశాలలో పోటీలను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నామని తెలిపారు. జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఈ పోటీల నిర్వహణలో పాలుపంచుకొని పోటీలను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఈ క్రీడల విజయవంతంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి వరకు ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు, యువత తమలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడలు ఒక వేదికగా ఉపయోగపడతాయన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఉచిత భోజన వసతిని కలెక్టర్ ఏర్పాటు చేశారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఈ పోటీలలో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఒలంపిక్ సంఘ సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, పాఠశాలల క్రీడా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి వేణుగోపాల్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల శ్రీనివాస్ ,సొల్లు సారయ్య, ఎండి యూనిస్ పాషా ,అంతటి శంకరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆర్ఎంను కలిసిన జెఎసి నాయకులు



**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ఏర్పాటు చేసిన ..డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించి ఆవిష్కరించుటకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాల క్రితం మహనీయుల విగ్రహాలను నెలకొల్పినప్పటికి వాటిని ఆవిష్కరించకుండా అడ్డుకోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పై ఆర్ఎం బి రాజు స్పందిస్తూ మా పై అధికారులతో మాట్లాడి అవిష్కరణకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్లు వంతడుపుల సంపత్, మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య, మాతంగి లక్ష్మన్ అంబాల సతీష్ కన్నం లక్ష్మన్ కోమ్ము సంపత్ సముద్రాల మల్లేశం వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త

## కరీంనగర్ జిల్లా గణిత ఫోరం ఏకగ్రీవ ఎన్నిక



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ లోని బ్లూబెల్స్ పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యవర్గ సమావేశం, ఎన్నికల నిర్వహణలో ఎన్నికల అధికారి జంగ మనోహర్ రెడ్డి, భీంరెడ్డి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ టీఎంఎఫ్ ఎన్నికలు నిర్వహించారు.. అందులో నూతన అధ్యక్షునిగా ఇప్పలపల్లి చక్రధర్, ప్రధాన కార్యదర్శిగా బిక్షపతి , అకాడమీ సెల్ కన్వీనర్ గా సముద్రాల హరికృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి, అసోసియేటివ్ అధ్యక్షుడిగా సిహెచ్. రామ్మోహన్, బాలకిషన్, జాయింట్ సెక్రెటరీ గాఎన్ ప్రకాష్ , ఉపాధ్యక్షుడిగా రవీందర్ , శ్రీనివాస్ రెడ్డి ,మహిళ ఉపాధ్యక్షులుగా జి శైలజ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహేశ్వర్ ,టెక్నికల్ సెక్రటరీ సురేందర్, మీడియా సెక్రెటరీగా కోలా రామచంద్ర రెడ్డి, కల్చరల్ సెక్రెటరీ గా సంగోజ్ శ్రీనివాస్, మహిళకార్యదర్శిగా కవిత, జిల్లా కౌన్సిలర్ గా కానుగంటి రాజమోళి , గోలి అరుణ దేవి , నాగభూషణం , వాసవి, నరసింహా స్వామి, హనుమంతరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెలడించారు. జిల్లా కార్యవర్గానికి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఆర్థిక కార్యదర్శిలు, కౌన్సిలర్స్ అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా నరేష్ గౌడ్



**మానకొండూర్ ప్రభాతవార్త:** మానకొండూర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా తాళ్లపల్లి నరే ష్ గౌడ్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్య నారాయణ నియామక పత్రా న్ని శుక్రవారం అందజేశారు. అనంతరం మానకొండూరు గ్రామ శాఖ అధ్య క్షుడిగా ఎన్నికైన నరేష్ గౌడ్ ను ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదేలు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎండి ఇర్ఫాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొండ్ర సురేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కనకం అశోక్, మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, కాంగ్రెస్ నాయకులు గోపు శ్రీనివాసరెడ్డి, చలిగంటి సంప త్, వాల అంజిత్ రావు, సాయి చరణ్, గుడాల మహేందర్ గౌడ్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎడ్ల శ్రీధర్, కనకం కుమార్, తాళ్ల పెల్లి నరేష్ గౌడ్, రాపాక సుభాష్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షులు దూలం దేవేంద్ర, తోట శ్రీనివాస్, రాజయ్య, మహమ్మద్ అజారుద్దీన్, మహమూద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# హైద్రాబాద్‌కు వెళ్తున్న మెప్మా ఆర్పిల ముందస్తు అరెస్టులు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

చాలా కాలంగా మెప్మాలో పనిచేస్తున్న విద్యావంతులైన మహిళలు ఏళ్ల గడిచిన వారి కనీస వేతనాలలో ఎలాంటి మార్పులు లేకపోవడంతో, చిరకాల సమస్యల సాధనకై, వారి ఉద్యోగ భద్రత కోసం వేతనాల పెంపు కోసం, రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు హుజురాబాద్, జమ్మికుంట మున్సి పాలిటీలలో పనిచేస్తున్న ఆర్పిలను ఎక్కడిక్కడ అటు హుజురాబాద్‌లో, ఇటు జమ్మికుంటలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి, మధ్యాహ్నం 12గంటల వరకు పోలీస్ స్టేషన్‌లలో నిర్బంధించారు. హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు తెల్లవారుజామునే ముందస్తుగా అరెస్టులు చేసారు. ఆర్పిల ఇంటి ఇంటికి తిరిగి వారిని అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. మధ్యాహ్నం వరకు పోలీసుల అదుపులో ఉన్న ఆర్పీలను వారి సొంత పూచికత్తుపై అనంతరం వదిలివేసారు. ఈ సందర్బంగా ఆర్పిలు మాట్లాడుతూ మేము మెప్మా విభాగంలో ఏళ్ల తరబడి ప్రభుత్వానికి కనీస వేతనం లేకుండా వెట్టి చాకిరి చేస్తున్నామని, అన్ని ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వా ములమవుతున్నామని, అలాంటిది.. అడగనిదే అమ్మ అయిన అన్నం పెట్టదన్న ఆశతో ప్రభుత్వం దృష్టికి మా బాధలను, మా గాధలను తీసుకెళ్లి విన్నవించుకుందామంటే పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేయడం తమకు



ఆవేదన కలిగించిందన్నారు. మెప్మా ఆర్పిలకు గత 8మాసాలుగా జీతాలు లేక మా కుటుంబాలకు పస్తులు ఉండే పరిస్థితులు దాపరించాయని వారు ఆవేదన వ్యక్తం చేసారు. పోలీసులు అదుపులో తీసుకున్నవారిలో హుజురాబాద్ నుండి టి రమాదేవి, పి స్వరూప, బి అనూష, శోభ, భాగ్యలక్ష్మి, అరుణ, జమ్మికుంట నుండి జ్యోతి, మంజుల, సరళ, దేవేంద్ర, ఉమాదేవి, విజయలక్ష్మి, బి రజిత, మాలతి, సునీత, మల్లీశ్వరి, ఉమ, లత, భాను, భాగ్యలక్ష్మి, అనూష, శారద, సృజన, శ్రీదేవి లను పోలీసులు అదుపులోకి తీసుకోవడం పట్ల వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లను తక్షణమే పేదలకు పంచండి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

వేలాది కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్ల రూపంలో నిర్మాణాలు చేసి, నిరుపేదలకు పంచకుండా, వాటిని గాలికి వదిలేయడంతో గబ్బిలాలు నివాసం ఉంటున్నాయని, గరిబోళ్ల కూలిపోయే రేకుల షెడ్‌లలో నివసిస్తున్నారని, తక్షణమే తెలంగాణ ప్రభుత్వం నివాసానికి అనుగుణంగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలందరికి పంపిణీ చేయాలని, జనతా దళ్ (సెక్యులర్) పార్టీ జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వద్దూరి డిమాండ్ చేసారు. శుక్రవారం హుజురాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించినప్పటికి గత సంవత్సరం క్రితం ఎన్నికల కోడ్ కారణంగా వాటిని పంపిణీ చేయలేక పోయిందని, కొత్త ప్రభుత్వం వచ్చి యదాది గడిచిన ఇంత వరకు ఒక్క డబుల్ బెడ్‌రూం ఇండ్లు పేదలకు పంచకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు చేపట్టాలని వాసు డిమాండ్ చేసారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో వేలాది కుటుంబాలు నిలువ




నీడలేక పెంకుటిళ్లలో రేకుల షెడ్‌లలో, పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నారని, వృథాగా నిర్మాణాలు చేసి, వదిలివేసిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు అసాంఘీక కార్యకలాపాలకు ఉపయోగపడుతున్నాయని, ఈ ఇండ్లపై నేతలు, పోలీసులు దృష్టి సారించాలని, మరికొన్ని చోట్ల పేకాట కేం ద్రాలుగా మారాయని వాసు వద్దూరి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో జెడిఎస్ నాయకులు మారముల్ల కిరణ్, బిసి సీనియర్ నాయకులు సండెల్ల వెంకన్న, రామ్ కుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేసిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.

జిడికె 11వ గనిలో ఎస్‌డిఎల్ యంత్రం మీద పని చస్తూ ప్రమాదవశాత్తు గనిలో ఫ్యాటల్‌లో జరిగిన యాక్సిడెంట్‌లో మృతి చెందిన ఇజ్జగిరి ప్రతాప్ కుమారుడు ఇజ్జగిరి రమేష్‌కు సింగరేణి యాజమాన్యం నుంచి సూటబుల్ జాబ్ ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇజ్జగిరి రమేష్ బి.టెక్ మెకానికల్ చదవగా, అతనికి సింగరేణి యాజమాన్యం అసిస్టెంట్ ఫోర్‌మెన్ మెకానికల్ ట్రైనీగా ఉద్యోగ నియామక పత్రం జారీ చేసింది. ఈ మేరకు సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో జిఎం డి.లలిత్ కుమార్ ఇజ్జగిరి రమేష్‌కు సూటబుల్ జాబ్ ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. అంకిత భావంతో పని చేసి సంస్థకు పేరు



ప్రఖ్యాతలు తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్ కుమార్, హన్మంత రావు, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

## బస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఈడి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుష్రుషా ఖాన్ శుక్రవారం హుజూరాబాద్ ఆర్టీసీ బస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బస్టాండ్ నిర్వహణ, ప్రయాణికుల మరుగుదొడ్ల నిర్వహణ, ప్రయాణికుల కోసం ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించి అధికారులను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసుల వివరాలు తెలిపే చార్టుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం అన్ని చర్యలు తీసుకోవాలని, ప్రయాణికులే మనకు ముఖ్యమని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ ఈ. కృష్ణ, బస్ స్టేషన్ మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## బాల సంక్షేమం పై సర్వోదయ యువజన సంఘం సమావేశం

కమలాపూర్, ప్రభాత వార్త:

సర్వోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో కమలాపూర్ మండలం అంబాల గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో హెచ్ఎం రోజా రమణి అధ్యక్షతన బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాంతంలోని బాలికలు, విద్యార్థుల రక్షణ, సంక్షేమంపై చర్చలు జరిగాయి. పిల్లలను దుర్వినియోగం, నిర్లక్ష్యం, దోపిడీ నుండి రక్షించాల్సిన అవసరం గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలో విస్తృతంగా అవగాహన కల్పించడం యొక్క ప్రాముఖ్యతను కమిటీ సభ్యులు వివరించి చెప్పారు. బలహీనమైన, సంరక్షణ, రక్షణ అవసరమైన, పిల్లలకు మద్దతు, సహాయం అందించే మార్గాలను వివరించి చెప్పారు. ఈ ప్రాంతంలోని పిల్లలందరికీ సురక్షితమైన, పోషకమైన వాతావరణాన్ని సృష్టించడానికి కలిసి పని చేస్తామని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వోదయ ఎఫ్ఏ రవీందర్, సీసీ శ్రీలత, టీచర్స్, లక్ష్మి, స్వరూప, రాణి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## ట్రినిటిలో మెంటార్ టు గెదర్ ఫర్ ప్లేస్మెంట్ రెడినెస్ ప్రోగ్రాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) వారి ఆధ్వర్యంలో మెంటార్ టుగెదర్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో బిటెక్ మూడో సంవత్సరం, నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలకు మెంటార్ టు గెదర్ ఫర్ ప్లేస్మెంట్ రెడినెస్ కార్యక్రమం నిర్వహించారు. ఆర్గనైజేషన్ ప్రతినిధి స్వాతి పాల్గొని ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణిగణేష్, ఎఓ సురేష్, టాస్క్ కళాశాల కో ఆర్డినేటర్ మధు శేఖర్, రిసోర్స్ పర్సన్ ఎ.స్వాతి, విద్యార్థులున్నారు.

## జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో గాయత్రి ప్రథమ స్థానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఈ నెల 11 నుంచి 13 వరకు ఎన్టీపీసీలోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో, జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శనలో పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థినీలు నూర్ ఫాతిమా, అమీమా అహరీమ్ వేస్ట్‌మేనేజ్మెంట్ అనే అంశంలో భాగంగా ప్రొడ్యూసింగ్ ఎలక్ట్రిసిటీ ఫ్రమ్ వేస్ట్ మెటీరియల్ అనే ఉప అంశంపైన చేసిన ప్రయోగం జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొందిరాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ ప్రదర్శనను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి జిలా లవిద్యాధికారి మాధవి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలను అభినందించి వారికి జ్ఞాపిక ప్రదానం చేశారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపల్ విజయ్, గైడ్ టీచర్స్ సదానందం, శ్రీనివాస్, రజీయుద్దీన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఓసిపి 5ని సందర్శించిన జిఎం ఓపెన్ కాస్ట్ కార్పొరేట్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని ఓసిపి 5 ప్రాజెక్ట్ జిఎం ఓపెన్ కాస్ట్ కార్పొరేట్ డివిఎస్ఎస్ఎన్ రాజు శుక్రవారం సందర్శించారు. ప్రాజెక్ట్‌లో పర్యటించి, పని స్థలాలను పరిశీలించారు. హెవి ఎర్త్ మూవింగ్ మిషనరీలను పరిశీలించి, పని తీరు వివరాలు అడిగి తెలుసుకొని సలహాలు, సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ప్రాజెక్ట్‌లో నిర్మిస్తున్న 3వ ఫీడర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ డివి రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రమేష్, మేనేజర్ అనిల్ గబాలే, సీనియర్ సర్వే అధికారి దీటి చంద్రమౌళి, డివైఎస్ఇ మహేష్ తదితరులున్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు
- సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుల న్నారు. పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 72 మంది లబ్ధిదారులకు మంజూరైన 72,01,052 రూపాయల విలువజేసే కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను, 664 మంది లబ్ధిదారులకు మంజూరైన 1.54కోట్ల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్కె గార్డెన్స్‌లో శుక్రవారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను గెలిచిన సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పెద్దపల్లి నియోజక వర్గానికి దాదాపు 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు చేయడం మన అదృష్టమని, ప్రజల దీవెనలతో గెలిచిన తాను ప్రతిక్షణం ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్నానని అన్నారు. నియోజక వర్గంలో ఎక్కడ అవినీతిల ఏకుండా పాలన సాగిస్తున్నానని, గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి తన పాలనలో ఎక్కడ జరగదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి బస్ డిపో మంజూరు అవడంతో ఇక్కడి నుంచి అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. సంవత్సరం కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి నియోజక వర్గంలో కనివినిలేని అభివృద్ధిపనులు మంజూరు చేశారని, రానున్న కాలంలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని, ప్రజలు సైతం తన వెంట ఉండి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహశీల్దార్, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులున్నారు.

# I, 3వ గనిలో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనిలో జీఎం డి.లలిత్ కుమార్ ఆధ్వర్యంలో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశాన్ని మొదటి, రెండవ బదిలీల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ అధికారులు, ఉద్యోగులు అందరూ సమష్టిగా ఏర్పడి సమాలోచనలు జరిపి వాటిని అమలు చేసేందుకు ఇచ్చే సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలని, సమష్టి నిర్ణయాల వల్ల ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచేందుకు అవకాశం లభిస్తుందని తెలిపారు. అనంతరం మల్టీడిపార్ట్‌మెంటల్ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణిలోని గనులు, వాటి పని తీరు గురించి వివరించి, ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించేందుకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్జీ 1కు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవాల్సిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐఈడి ఎజీఎం ఆంజనేయులు, వన్ గ్రూప్ ఏజంట్ ఎల్.రమేష్, డిజిఎం కిరణ్ బాబు, మేనేజర్ రమేష్ ఇతర అధికారులున్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

గోదావరిఖని, ప్రభాతవార్త.



మెప్మా ఆర్‌పిలకు గత ఆరు నెలల నుంచి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఛలో హైదరాబాద్ పిలుపులో భాగంగా మెప్మా కార్యాలయం ముట్టడికి బయలు దేరిన పెద్దపల్లి జిల్లా ఆర్‌పిలను కరీంనగర్ దగ్గర పోలీసులు అడ్డుకోవడం అప్రజాస్వామిక చర్యని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, ఎఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. ఆర్‌పిల అక్రమ అరెస్టులను వారు తీవ్రంగా ఖండించారు. పోలీసులు మహిళలని చూడకుండా అడ్డుకోవడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌పిలు లేకుంటే ప్రభుత్వ పథకాల్లో ప్రజల్లోకి చేరవని అన్నారు. ఆర్‌పిలు చేస్తున్న కష్టాన్ని చూసి ప్రభుత్వం స్పందించి వారికి వేతనాలు పెంచాల్సిందిపోయి చేస్తున్న పనికి వేతనాలు ఇవ్వాలని ప్రశ్నించి పోరాడుతుంటే అక్రమంగా అరెస్ట్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని, ఆర్‌పిలకు నిరంతరం డిహెచ్‌పిఎస్, ఎఐటియుసి అండగా ఉంటుందని అన్నారు.

## రైతులకు మెరుగైన పరిహారం అందించేందుకు కృషి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

భూసేకరణ కింద భూములు అందించే రైతులకు నిబంధనల ప్రకారం సింగరేణి సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కోర్టు ఆదేశాల ప్రకారం రైతులు, సింగరేణి సంస్థ ప్రతినిధులత సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సింగరేణి భూసేకరణ పరిహారంపై సంబంధిత రైతులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, దనవు కలెక్టర్ డి.వేణుతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రామగిరి మండలం సుందిల్ల, ముత్యాల గ్రామాలలో సింగరేణికి సంబంధించి భూసేకరణ అంశంపై రైతులకు మెరుగైన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం ఎంత వీలైతే అంత సింగరేణి సంస్థ నుంచి రైతులకు అధికంగా పరిహారం అందించేందుకు కృషి చేస్తామని, భూసేకరణ ప్రక్రియకు రైతులు కూడా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, సింగరేణి జిఎం డి.లలిత్ కుమార్, రామగిరి తహశీల్దార్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడానికి సీఎం కప్ పోటీలు

ప్రభాతవార్త ఎలిగేడు



గ్రామాల్లో ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అందుకే సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో భాస్కరరావు అన్నారు గురువారం ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు కబడ్డీ పోటీల్లో ఎలిగేడు జట్టు విజయం సాధించగా బాలికల పోటీల్లో ధూళికట్ట జట్టు విజయం సాధించారు బాలుర పోటీల్లో దూళికట్ట ఎలిగేడు జట్టు బాలికల విభాగంలో ఎలిగేడు జట్టు విజయం సాధించారు వాలీబాల్ క్రీడల్లో ప్రథమస్థానంలో దూళికట్ట ద్వితీయ స్థానంలో సుల్తాన్పూర్ జట్టు విజయం సాధించారు ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ ఎంపీడీవో భాస్కరరావు కాంప్లెక్స్ హెచ్ఎం గండ్ర దేవేందర్ రావు ఎంఈఓ నరేంద్ర చారి లు విజేతలకు బహుమతులు అందజేశారు క్రీడలను ప్రశాంతంగా నిర్వహించిన ఎంఈఓ ఎంపీడీవో కాంప్లెక్స్ హెచ్ఎం లను అభినందించారు పిఈటి శ్రీకాంత్ మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ పిడి ప్రణయ్ కుమార్లు పాల్గొన్నారు

## ఉచిత కంటి శస్త్ర చికిత్సలు విజయవంతం

ఓదెల ప్రభాతవార్త

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా 32 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చల్మెడ ఆనందరావు ఆసుపత్రి కరీంనగర్ లో విజయవంతమయ్యాయని సింగల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి తెలిపారు ఆపరేషన్ అయిన వారికి పండ్లు అందించామన్నారు వారిని గ్రామానికి తీసుకు వచ్చామని అదేవిధంగా వారికి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు.ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరించిన నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్,డా.అనురాగ్ పవార్,లగిశెట్టి వంశీకి కృతజ్ఞతలు తెలిపారు.ఇంకా ఎవరైనా కంటిలో పొరలు ఉన్నవారు నేరుగా సంప్రదిస్తే మరో సారి క్యాంప్ నిర్వహించి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్, గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ పల్మపాటి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.




# రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన కేసీఆర్

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల ఊబిలోకి నెట్టాడని, ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూనే మరోవైపు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 52 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ రంగాల్లో దూసుకు వెళ్తోందని , ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే అన్నారు. ఇందులో ఎలాంటి సంశయం అక్కరలేదని కావాలని ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని వివరించారు. ఎన్నడూ లేని విధంగా సుల్తానాబాద్ అభివృద్ధిని చేసి చూపిస్తానని , రానున్న రెండు సంవత్సరాల్లో బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడతామని , రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో నిర్మాణాలు చేస్తున్నామని అన్నారు. సుల్తానాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు రూ.12.50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని 30 పడకల నుండి 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తామని , నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాన్ని నెలకొల్పనున్నట్లు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపూర్ లో ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో పిల్లలకు,స్త్రీలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు.ఈ వైద్య సేవల్లో డా. స్నేహ డి సి హెచ్, డా. కావ్య, డి జి వో, డా.గోపి సుందర్,శివాని,ఆస్పత్రి వైద్యులు డా. అనూష రాణి,ఎం డి జన రల్, లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.వైద్య శిబిర ఆర్గనైజర్లు పరుశురాం,ఉయ్యాల పరుశురాం గౌడ్,అజయ్ లు ఉన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితర

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలోని అయ్యప్ప స్వామి శిబిరంలో గురు స్వామి సాయిరి మహేందర్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రైస్ మిల్ వ్యాపారవేత్త చకిలం లత మారుతి దంపతుల వివాహ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు మిట్టపల్లి మురళి, మేర్గు వెంకటేష్, సతీష్, ఉదయ గోలెం శంకర్, కట్ల సంపత్, గండె రాజు, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు



# నేటి నుండి జ్ఞాన సరస్వతి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

**ఈనెల 14 నుండి 16 వరకు ఉత్సవాలు ..**

**నెల 15న సాయంత్రం కళ్యాణ మహోత్సవం..ఘనంగా ఏర్పాట్లు**



చొప్పదండి ప్రభాతవార్త చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబయింది బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించేందుకు ఆలయ అర్చకులు నిర్వాహకులు ఘనంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఈనెల 14 నుండి 16 వరకు ఉత్సవాలను నిర్వహించేతందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు తెలంగాణ రాష్ట్రంలో చొప్పదండి పట్టణంలో ఉన్న జ్ఞాన సరస్వతి దేవాలయం నాలుగో దేవాలయంగా నిలుస్తున్నది ఇక్కడ జ్ఞాన సరస్వతి మాత తో పాటు లక్ష్మీదేవి లలితా దేవి దేవుళ్ళు ఉన్నాయి శక్తిపీఠంగా ఉండి భక్తులకు కోరిన కోరికలను తీర్చే కొంగుబంగారంగా చొప్పదండి జ్ఞాన సరస్వతి ఆలయం నిలుస్తున్నది ఆలయం బయట వినాయక మండపం పంచముఖ ఆంజనేయస్వామి మండపాలు ఉన్నాయి దాని బయట మానసా దేవి సుబ్రహ్మణ్య స్వామిలు కొలువై ఉన్నారు ఈనెల 14న ఉదయము జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు ట్రస్మా ఆధ్వర్యంలో అమ్మవారి శోభాయాత్ర నిర్వహిస్తారు ఈ శోభయాత్ర జ్ఞాన సరస్వతి ఆలయము నుండి ప్రారంభమై తెలంగాణ చౌరస్తా అంబేద్కర్ చౌరస్తా పోలీస్ స్టేషన్ పోస్ట్ ఆఫీస్ శ్రీ రామ ఫంక్షన్ హాల్ నుండి కొత్త బస్టాండుకు చేరుకొని ఆలయానికి చేరుకుంటుంది. అనంతరం ఆలయంలో విశ్వక్సేన విధి వాసుద గేవ పుణ్య హవాచన విధి అంకురారోపణ విధి అగ్ని ప్రతిష్ట సాయంత్రం ద్వాజారోహణము సర్వ త్ దేవతా ఆహ్వానము సర్వ దైవిక హోమము బలిహరణం తీర్థప్రసాద వితరణ ఉంటుంది 15 ఆదివారం రోజున సాయంత్రము 6 గంటల 35 నిమిషాలకు శ్రీ లక్ష్మీ నారాయణ వాణి హిరణ్య గర్భ కళ్యాణ మహోత్సవము నిర్వహిస్తారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుంది ఈ మూడు రోజుల కార్యక్రమాలు వేద పండితులు జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సింహాచలం జగన్మోహనాచార్య లు శ్రీ భాష్యం నవీన్ కుమార్ చార్యుల తో కార్యక్రమాలను నిర్వహిస్తారు చొప్పదండి మండలం తో పాటు పలు జిల్లాల నుండి భక్తులు ఈ బ్రహ్మోత్సవాలకు హాజరు కానున్నారని నిర్వాహకులు తెలిపారు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలను తీసుకున్నామని తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరుతున్నారు

# చొప్పదండి వార్త



## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

చొప్పదండి ప్రభాతవార్త చొప్పదండి

పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు శనివారం రోజున సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ ఉన్నందున ఉదయం 10 నుండి 12 గంటల వరకు మండలంలో కరెంటు నిలిపి వేయబడుతుందని తెలిపారు విద్యుత్ వినియోదారులు గమనించి సహకరించాలని కోరారు

## ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం పోస్టర్ ఆవిష్కరణ

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో ఈనెల 19న నిర్వహించే ధర్మ సమాజ పార్టీ ఆధ్వర్యంలో ధర్మ యుద్ధం బహిరంగ సభకి రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహరాజ్ హాజరవుతున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు, ఈ మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ, మల్యాల అంగడి బజార్ వద్ద శుక్రవారం ధర్మ యుద్ధం పోస్టర్ కరపత్రాలను ఆవిష్కరించారు, కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కన్వీనర్ శివ, జిల్లా కమిటీ సభ్యులు ప్రణీత్ ,మండల కమిటీ సభ్యులు మనోజ్, లక్ష్మీరాజం ,నవీన్,జలీల్ ,కరీం అజయ్ ,నరేష్, అనుదీప్, గంగరాజన్ పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ సబ్ స్టేషన్, 33 కెవి లైన్‌లో మెయింటెనెన్స్, చిన్నపాటి మరమ్మతుల కారణంగా నేడు (శనివారం) ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ వినియోగదారులకు ఏఈ తెలిపారు. కమలాపూర్, వంగపల్లి, శనిగరం, గోపాల్‌పూర్, నరేళ్ల, పాలెం, లక్ష్మిపురం, శ్రీరాములపల్లి, అంబాల, లక్ష్మిపురం, గునిపర్తి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని, విద్యుత్తు నిలిపివేతను వినియోగదారులు గమనించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ తెలిపారు.

## బోయినిపల్లిలో వాహనాల తనిఖీలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండల కేంద్రంలో వాహనాల తనిఖీలో భాగంగా ఆర్‌సి, ఇన్సూరెన్స్, టాక్స్, ఫిట్‌నెస్, పర్మిట్ లేని వాహనాలను, స్కూల్ వాహనాలను రాజన్న సిరిసిల్ల జిల్లా మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్ ఆధ్వర్యంలో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ధ్రువ పత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది, కానిస్టేబుల్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని కొండపాక ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం కేంద్ర నాణ్యత ప్రమాణాల బృందం సందర్శించింది. గత సంవత్సరం ఈ ఆరోగ్య కేంద్రం అసెస్‌మెంట్ క్రింద ఎంపిక కావడం జరిగింది. అందులో భాగంగా కేంద్ర వైద్యుల బృందం శమబనో, భరత్ కుమారులు రాగా జిల్లా ఉప వైద్యాధికారి చందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు వరుణ లు ఘన స్వాగతం పలికారు. ఆరోగ్య ప్రమాణాల ప్రకారం కొనసాగుతుందని సమావేశం నిర్వహించి, సంతృప్తి వ్యక్తం చేశారు.

## వీణవంక, పోతిరెడ్డి పల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లలో అంతరాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని వీణవంక, పోతిరెడ్డి పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లలో నేడు మధ్యాహ్నం 12 గంటల నుండి 1.30 గంటల వరకు ఆ విద్యుత్ స్టేషన్‌లలో మరమ్మతుల కారణంగా అంతరాయం జరుగుంతుందని శుక్రవారం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే నివాసంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి

వీణవంక, ప్రభాత వార్త:

నేడు వీణవంక మండల కేంద్రంలోని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయబడుతుందని మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి శుక్రవారం తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల లకు ఇచ్చిన ఎన్నికల హామీ నెరవేర్చాలి..

**పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త..:** సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చి వారిని క్రమబద్ధీకరణ చేయాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వారి అశోక్ కుమార్ పేర్కొ న్నారు. జగిత్యాల తహసిల్ చౌరస్తాలో గత నాలుకు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగుల చేస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగా శిక్ష ఉద్యోగుల డిమాండ్ మేరకు వారిని విద్యాశాఖలో విలీనం చేయాలని, తక్షణమే పేస్కేల్ వర్తింపచేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. నీళ్ల, నిధులు, నిమామాకాల పేరిట అధికారంలోకి వచ్చిన రీదిళి ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగులను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే బాటలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా వెళ్ళకుండా సానుకూల దృక్పథంలో వ్యవహరించి వారి సేవలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాశ్ రావు పాల్గొన్నారు.ఈ సమ్మెలో విద్యాశాఖలో భాగంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంలో అన్యాయానికి గురవుతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల త్రాసులో తాము నిర్వహించే విధులు రాష్ట్రానికే ఎక్కువ ఉన్నామని తెలిపే ఫ్లెక్సీతో తమ నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని పేర్కొన్నారు. తమ సేవలను గుర్తించి తమను విద్యాశాఖలో విలీనం చేసి, క్రమబద్ధీకరణ చేయడమే ఏకైక పరిష్కారమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని వింగుల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## హరికిషన్ ఇప్పనపల్లి ఉన్నత పాఠశాలకు ఆరో ప్లాంట్ బహూకరణ

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంటును బహూకరించారు ఈ మేరకు పట్టణానికి చెందిన సిరిపురం రమ రాజేందర్ దంపతుల కుమారుడు రామ్మూర్తి 60 వేల విలువైన ఆరో ప్లాంటును పాఠశాలకు బహుకరించారు ఇప్పనపల్లి సాంబయ్య కుటుంబ సభ్యులు అమెరికలో ఉండడంతో వీరు పాఠశాల పరిస్థితిని వారికి వివరించగా ఇప్పనపల్లి సాంబయ్య ప్రోద్బలంతో వారు ఈ ఆరోప్లాంటును బహుకరించారు సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని అందుకోసమే ఆరో ప్లాంటును అందజేశామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్కూలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరిని పలువురు ప్రత్యేకంగా అభినందించారు

## నేడు మల్యాల మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల,ప్రభాతవార్త

మల్యాల మండలంలోని మల్యాల ,తకలపల్లి, రాంపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఫీ దర్లకు మరమ్మతు పనులు చేపడుతున్నందున ఈనెల 14న శనివారం మధ్యాహ్నం 2: 30 నుండి 4:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మల్యాల ఏఈ దయానంద్, రామన్నపేట ఏఈ శ్రీనివాస్ తెలిపారు, ఆయా విద్యుత్తు ఫీడర్ల మరమ్మత్తు కారణంగా మల్యాల, ముత్యంపేట, రాజారామ్ ,నూకపల్లి, తక్కలపల్లి ,మేడమ్ పల్లి, మానాల, రాంపూర్, ఓబులాపూర్ వడ్డెర కాలనీ, పోతారం ,రాజారం విద్యుత్ సరఫరా నిలిపి వేయ పడుతుందని , విద్యుత్ అంతరా యా నికి వినియోగదారులు సహకరించాలని వారు కోరారు

# వైభవంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించాలి

**- సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణపై సమావేశం**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలని ఎస్ఓటూజీఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబులు సూచించారు. ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలపై గోదావరిఖనిలోని పాఠశాలల కరస్పాండెంట్స్, డ్యాన్స్ మాస్టర్స్, సేవా సమితి సభ్యులతో సాంస్కృతిక కారయక్రమాల నిర్వహణపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గనులు, డిపార్ట్‌మెంట్స్ ఉన్నతాధికారులతో ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. 18న అధికారుల సతీమణులు, వారి పిల్లలకు ఆట పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 19న గృహ శోభ పోటీలు, వెల్ బేబీ షో పోటీలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆర్జీ 1 ఏరియాలో పని చేస్తున్న ఉద్యోగుల 5 సంవత్సరాల లోపు బాల బాలికలు మాత్రమే ఈ పోటీలకు అర్హులని తెలిపారు. 20న సాంస్కృతిక కార్యక్రమాల రిహార్సల్స్, దీపాలంకరణ పోటీలు, 21న మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా సెక్రటరీ శిరీష, సేవా జాయింట్ సెక్రటరీ బీనాసింగ్, సేవా సమితి కో ఆర్డినేటర్ మేడి తిరుపతి, సేవా సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ జన్మదిన వేడుకలను వేములవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, అధ్యక్షులు మహమ్మద్ రఫీ, భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు. అల్లం నారాయణ ఆయురారోగ్యాలతో విరాజిల్లుతూ జర్నలిస్టు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రమేష్, కృష్ణా రెడ్డి, గంగాధర్, రాజేందర్, బాలాజీ, నవన్, జునైద్‌లతోపాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయునికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు ఊరెడి మల్లికార్జున్ తల్లి ఇటీవల మృతి చెందగా, శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం సీనియర్ పాత్రికేయుడు ఊరెడ్డి మల్లికార్జున్, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, నందు గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సేవలు అందించడంలో సహకార సంఘం విఫలం

చందుర్తి డిసెంబర్ 13 ప్రభాతవార్త :

రైతులకు సేవలు అందించడంలో చందుర్తి ప్రాథమిక సహకార సంఘం పూర్తి స్థాయిలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం గౌడ్ అన్నారు, ఈ యాసంగి సీజన్ లో దాదాపు సగం వరకు వరి నాట్లు వేయడం జరిగిందని ఇప్పటివరకు మందు బస్తాలు పంపిణీలో విఫలమయ్యారన్నారు, పాలకవర్గ సభ్యులు ఆర్థికంగా బలోపేతమయ్యారే తప్ప రైతులకు చేసింది ఏమీ లేదన్నారు, ఫర్టిలైజర్ షాప్ యజమానులతో కుమ్మక్కై రైతులను నిండా ముంచాలనే ఉద్దేశంతోనే ఇప్పటివరకు ఎరువుల బస్తాలు తీసుకురాలేదని ఆరోపించారు.. డైరెక్టర్లే దళారుల అవతారం ఎత్తి ధాన్యం కొనుగోలు చేశారని గ్రామాల్లో రైతులు చర్చించుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో ఎరువుల బస్తాలపై 40 రూపాయలు అదనంగా తీసుకున్నారని వాటిని సంఘానికి జమ చేసి వెంటనే రైతులకు ఎరువు బస్తాలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని మార్కండేయనగర్‌లో నివాసముండే కోడెం రాజవ్వ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు గుడిసె దేవరాజు, దత్తు, రవి తదితరులున్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం గొల్లపల్లి, వట్టిమర్ల ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కవిత, గొంటి రవీందర్, కడప వెంకటేశంలకు శుక్రవారం ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఇఓ మురళీ నాయక్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గోపు పర్శ రాములు హాజరై బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానించి, వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టిమల్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రావు, ప్రధానోపాధ్యాయురాలు మంగళ, ఉపాధ్యాయురాలు చందన, మహేందర్, వంకాయల రమేష్, ముచ్చర్ల లింగయ్య, అంగన్‌వాడీ టీచర్ షీలా తదితరులున్నారు.

## ఎస్సైని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

చందుర్తి డిసెంబర్ 13 ప్రభాతవార్త:




చందుర్తి ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బొమ్మన వేణి అంజయ్యను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, దారం చంద్రం, శ్రీనివాసరెడ్డి తదితరులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు, నూతన ఎస్సై అంజయ్యను శాలువాతో సన్మానించారు.

# వేములవాడ వార్త

## రైతులకు ఎరువుల కొరత రాకుండా చూడాలి

**-వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు**

చందుర్తి డిసెంబర్ 13 ప్రభాతవార్త:



రైతులకు ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకు రామారావు అన్నారు, చందుర్తి రైతు వేదికలో శుక్రవారం చందుర్తి మండల ఫర్టిలైజర్ యజమానులతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు ఎరువుల నిల్వలు సరిపడా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు, ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువుల జరపాలని, రైతులకు రసీదు తప్పకుండా ఇవ్వాలని, స్టాక్, ధరల పట్టిక బోర్డు డిస్ప్లే ఏర్పాటు చేయాలని ఎలాంటి ఎరువుల కొరత రాకుండా ఉండేలా ముందుగానే నిల్వ చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు ఏఈవోలు రమ్య, శిరీష ,యోగేశ్వర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలన

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కీచులాటపల్లి, రాజారాం పల్లి, ఏడుమో టలపల్లి, రాంబద్రునిపల్లి , ఎల్లాపూర్ గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ. శ్రీనివాస్ రెడ్డి పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వేను తప్పులు లేకుండా, పకడ్బందీగా చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వేలో ఆయా గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్

చందుర్తి డిసెంబర్ 13 ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అధిక మెజారిటీ తో ఘన విజయం సాధించిన న్యాత నవీన్ గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా గా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తనదైన శైలిలో ఘనవిజయం సాధించిందిన నవీన్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ నవీన్ విజయం శుభ పరిణామమని నవీన్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలన్నారు, వేములవాడ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుజిత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముగ్గురు ఎస్ఐ బదిలీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు ఎస్.ఐ లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మల్లపూర్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న కిరణ్ కుమార్ ను మెట్ పల్లి పోలీస్ స్టేషన్ 1 ఎస్ ఐ గా బదిలీ చేశారు. మెట్ పల్లి ఎస్ ఐ – 2 జగిత్యాల సీసీఎస్ అటాచ్డ్ లో ఉండగా, మల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఆదిలాబాద్ వి ఆర్ లో ఉన్న మహేష్ జగిత్యాల కు డి ఏస్ బి కి బదిలీ చేశారు. బదిలీ అయిన ఆఫీసర్లు వెంటనే సంబంధిత స్టేషన్ అఫీసర్లకు రిపోర్ట్ చేయాలని జిల్లా ఎస్పీ జారీ చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించారు.

# మంథని అభివృద్ధిపైన శ్వేతపత్రం విడుదల చేయాలి

## - మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో పదేళ్లలో జరిగిన అభివృద్ధిపైన మంత్రి శ్రీదర్‌బాబు శ్వేత పత్రం విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని నియోజవర్గంలో గత పది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధిపైన ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలని అదేవిధంగా ఎన్నికల సమయంలో మానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి చెప్పిన హామిలను ఇంతవరకు అమలు చేయలేదని ఆయన అన్నారు. దీనిపైన డిజిపికి పోస్టుద్వార ఫిర్యాదు చేశామని అన్నారు. తాము ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కిందిస్తాయి నాయకులతో తమ సామాజక వర్గంవారితో తను దూషిస్తున్నారని ఆన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు చిన్నకాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పి సంవత్సరం గడిచిన ఎందుకు పూర్తి చేయలేదన్నారు. మల్హర్ మండలం కిషన్‌రావుపల్లి నుండి భూపాలపల్లి వరకు రోడ్డును వెంటనేపూర్తి చేయాలని అదేవిధంగా ఓడేడ్ వంతెనను పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆరుగ్యారెంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపైన చీటింగ్ కేసు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, ఏగోలపు శంకర్‌గౌడ్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, సింగిల్‌విండో డైరక్టర్లు మాచిడి రాజూగౌడ్, ఆకుల రాజబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కనవెన శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్రియాల లాంగ్ వాల్ గనిలో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

రామగిరి ప్రభాతవార్త:

స్తింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్స వాలను పురస్కరించుకొని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ ఎస్.డి.హాబీబ్ హుస్సేన్, సభ్యులు, కార్పొరేట్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ పర్యటించారు. వారికి ముందుగా అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. తదుపరి ఏర్పాటు చేసినటువంటి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గనికి సంబంధించినటువంటి పని ప్రదేశాలను, గని యొక్క ఉత్పత్తి వివరాలను తనిఖీ బృందానికి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ ఎస్.డి.హాబీబ్ హుస్సేన్ మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గని సింగరేణి సంస్థలో ఉన్న భూగర్భ గనుల్లోకెల్లా అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ బొగ్గు ఉత్పత్తి చేస్తున్న గని అని అన్నారు. భూగర్భ గనుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ద వహించరాదని, అనుక్షణం అప్రమత్తతో ఉంటూ భద్రతతో విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకో వాలని అన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. తదుపరి గత ఏడాది వార్షిక పక్షోత్స వాల్లో సాధించిన బహుమతులను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఈ వార్షిక భద్రతా పక్షోత్స వాల సందర్భంగా నిర్వహించిన వివిధ ట్రేడ్ టెస్టులలో విజేతలుగా నిలిచిన ఉద్యోగులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం భద్రత పట్ల ఉద్యోగులకు మరింత అవగాహన కల్పించడం కోసం నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు తనిఖీ బృందాన్ని, ఉద్యోగులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం భూగర్భ గని లోకి వెళ్లి పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం రీజియన్ సేఫ్టీ



జనరల్ మేనేజర్ కె.హెచ్.ఎన్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామ చంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ కె.యా దయ్య, ప్రాజెక్ట్ ఇంజినీర్ రఘురాం, మేనేజర్ కె.జనార్ధన్, సేఫ్టీ ఆఫీసర్ రమేష్, వార్షిక భద్రత కమిటి సభ్యులు యం.కనకయ్య, బి.చంద్రశేఖర్, బి.దేశాయ్, యం.డి.రహిమత్ అలి, కె.అమర్ నాథ్, టి.సత్యనారాయణ, కె.పద్మ, వి.వలధర్, బి.చంద్రమొగిలి, బి.రవీందర్, ఎస్.సాయి చరణ్, పిట్ సెక్రెటరీ లు గంగాధర్, కొమురయ్య, సేఫ్టీ కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యూనిఫారాలు అందజేత

మంథని - ప్రభాతవార్త



మంథని పీపుల్స్ గ్రూపు వాట్సప్ ద్వార సేకరించిన నిధులతో మంథని పట్టణంలోని జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం స్పోర్ట్స్ యూనిఫారాలు అందించారు. ఈ సందర్భంగా వాట్సప్ గ్రూపు నిర్వాహకులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలపైన మమకారంతో తమవంతుగా ఏదైన చేయాలనే సంకల్పంతో దేశవిదేశాల్లో ఉన్న వారి చేయూతతో పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫారాలు అందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు శ్రీనివాస్, వాట్సాప్ గ్రూపు నిర్వాహకులు లోకే మనోహార్, లోకే శరత్, కెవిఎల్ఎన్ హరిబాబు, రామగుడు శ్రీనివాస్, రిటైర్డు ఉపాధ్యాయుడు రామడుగు ప్రభాకర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌కు ఘనంగా సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త.



ఉస్మానియా యూనివర్శిటీ నుంచి ఆంగ్ల విభాగంలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్‌పై ప్రొఫెసర్ కొండ నాగేశ్వర రావు పర్యవేక్షణలో ముత్తారం మండలం దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ అందుకున్న సందర్భంగా శుక్రవారం మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్ దంపతులతోపాటు కుటుంబ సభ్యులతో శాలువాతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా కొనసాగుతూనే మరోవైపు ఉస్మానియా యూనివర్శిటీలో ఇంగ్లీష్ విభాగంలో పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ కృష్ణవేణితోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్క ఇంటిని సర్వే చేపట్టాలి

## - ముత్తారం ఎంపిడిఓ సురేష్

ముత్తారం, ప్రభాతవార్త.

ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్క దరఖాస్తుదారుని ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సూచించారు. ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సూచించిన విధంగా దరఖాస్తుదారుల వద్దకు వెళ్లి సమాచారాన్ని సేకరించాలని, ప్రజలు కూడా సర్వేకు వచ్చే కమిటీ సభ్యులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుదాటి గోవర్ధన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంథని వార్త

# కళాశాల విద్యార్థులకు అన్నదానం

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన స్వర్గీయ గట్ల చంద్రయ్య స్మారకార్థం అమెరికాలో టెక్సాస్ లో నివాసం ఉంటున్న అతని మనుమరాలు కొత్తూరు నవ్య విష్ణువర్ధన్ కళాశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకి తాత పేరు మీద ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ ఏఎస్ఐ గట్ల శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల రామ్ కుమార్, గట్ల శ్రీకాంత్ అధ్యాపకులు శ్రీధర్ రావు,ఝాన్సి, తిరుపతి ,తిరుమల్, శశాంక్, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, శ్రీదేవి, కొమురయ్య, మానస, దీప రాణి, వనిత కుమారి, సిబ్బంది బియ్యా బాని, రాజన్న, సుజాత ,అనసూర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ

## - పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షుడు సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త



అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమాన్ని శుక్రవారం మంథని పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి నివాసంలో భక్తులు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్సులో నిర్వహించిన ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో మంథని మండలంతో పాటు భూపాలపల్లి జిల్లా మల్హార్, కాటారం మండలాలకు చెందినఅయ్యాప ్ప భక్తులు పాల్గొన్నారు. ఈ అయ్యప్ప పడిపూజ కార ్యక్రమంలో పాల్గొన్న జిల్లా బిజెపి అద్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహాం ప్రతి ఒక్కరిపైన ఉండాలని మంథని నియోజకవర్గం ప్రజలు అయ్యప్ప అశీస్సులతో సఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి కుమారుడు చందుపట్ల అనిల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో కాటారం సింగిల్‌విండో చైర్మన్ చలా ్ల నారాయణరెడ్డితో బిజెపి నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# గాయిరాన్ భూమిలో రెవెన్యూ బోర్డు ఏర్పాటు

మంథని - ప్రభాతవార్త




మంథని మున్సిపల్‌పరిధిలోని గంగాపురి గ్రామశివారులోని సర్వేనంబర్ 991లో భూమిని ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ శుక్రవారం రెవెన్యూ అధికారులు బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో ఇదే స్థలంలో రెవెనూ ్య అధికారులు బోర్డును ఏర్పాటు చేయగా దానిని కొంతమంది తొలగించారు. కాగా దాదాపు రెండున్నర ఎకరాల విస్తీర్ణంగా ఉన్న ఈ గాయిరాన్ భూమిపైన పలు ఫిర్యాదు రాగా కొంతమంది కోర్టును ఆశ్రయించారు. కాగా ఈ భూమిని ప్రభుత్వ భూమిగా పరిగణించి ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ప్రభుత ్వం వద్ద పెండింగ్ ఉన్నాయి. కాగా విలువైన ఈ గాయిరాన్ భూమిలో ప్రభుత్వస్థలంగా పేర్కొంటు ఉన్న బోర్డును తిరిగి రెవెన్యూ అదికారులు ఏర్పాటు చేయటంతో మళ్లీ గాయిరాన్ భూమి వ్యవహారం

# ప్రగతి పథంలో దూసుకుపోతున్న పెద్దపల్లి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఏడాది కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రగతి పథంలో పెద్దపలి ్ల నియోజక వర్గం దూసుకుపోతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా త్వరలో ప్రారంభం కానున్న పనులను శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి అభివృద్ధి కొరకు నెల రోజుల క్రితం 30కోట్ల రూపాయలతో పనులకు శంకస్థాపన చేసి మొదలు పెట్టడం జరిగిందని, 9 ప్యాకేజీలకు గాను 7 ప్యాకేజీల పనులు ప్రారంభం అయ్యాయని, ఈ నెల 4న పెద్దపల్లి పట్టణానికి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ అభివృద్ధికి 15 కోట్ల రూపాయలు మంజూరు చేశారని, అందులో భాగంగా నాలుగు ఎకరాల స్థలంలో నాలుగు కోట్ల రూపాయలతో పార్క్ ఏర్పాటు చేసుకోవడం, మిగతా 11 కోట్ల రూపాయలతో పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరం ఉన్న చోట్ల సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇతరత్రాలు పనులు చేసుకోవడం జరుగుతుందని, రానున్న ఆరు నెలలో మరో 45 కోట్ల రూపాయలతో పనులు చేసేందుకు అనుమతులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు నూగిల్ల మల్లన్న, బూతగడ్డ సంపత్, పాగల సోని, శ్రీకాంత్, మున్సిపల్ ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి వినయ్, మున్సిపల్ అధికారులున్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం
## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

ధర్మారం ప్రభాతవార్త



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం లో మేడారం గ్రామానికి చెందిన కోసరి రవి సంధ్య దంపతుల పుత్రుడు కోసరి రాజేందర్ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నట్టు, లైన్స్ క్లబ్ దృష్టికి రాగా వైద్య ఖర్చుల నిమిత్తం 16,500/ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేయడం జరిగింది. అనంతరం గ్రామంలో నిరుపేద కుటుంబాల కు చెందిన 20 మంది బీదవారికి దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ శెట్టి, సెక్రెటరీ ఎండి ముజాహిద్, ట్రెజరరీ కట్ట రమేష్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ చింతపండు నర్సింగం సార్, సభ్యులు చంద్రయ్య, దేవయ్య, మోహన్, మనోహర్, మైపాల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జనవరి 1నుండి ప్లాస్టిక్ నిషేధ గ్రామంగా సుందరగిరి

### స్పెషల్ ఆఫీసర్, తహాశీల్దార్ ఎం రమేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో శుక్రవారం రోజున జరిగిన గ్రామసభలో ప్లాస్టిక్ నిషేధ గ్రామంగా వచ్చే జనవరి 1వ తేదీ నుండి సుందరగిరి గ్రామాన్ని అమల్లోకి తేవాలని గ్రామ స్పెషల్ ఆఫీసర్, తహాశీల్దార్ ఎం రమేష్ తెలిపారు. నేడు ప్రపంచాన్ని పెను భూతంగా భయపెడుతున్న మహమ్మారి ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని, ఇందులో అందరూ భాగస్వాములు కావాలని తహాశీల్దార్ కోరారు. గ్రామంలో ఉన్న దాదాపు 10 హోటల్స్‌లో కూడా టీ త్రాగటానికి కచ్చితంగా ప్లాస్టిక్ గ్లాసలకు బదులుగా స్టీల్ లేదా సీస గ్లాస్‌లను మాత్రమే వాడాలని కోరారు. ఇక ఫంక్షన్‌లలో ప్లాస్టిక్ ప్లేట్లను వాడకుండా స్టీల్ ప్లేట్‌లను, స్టీల్ గ్లాస్‌లను మాత్రమే వాడాలని గ్రామసభ సాక్షిగా తీర్మాణం చేశారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలను గ్రామస్థులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా బంజేరుపల్లి రోడ్డు పనులకు దారి లేదని కాంట్రాక్టర్‌ను ఎవరో బెదిరిస్తున్నారని, గ్రామం ఆవిర్భావం నుండే ఆ దారి ఉన్నదని అన్నారు. రానున్న వర్షాకాలంలో వరద నివారణకు మార్గాలు చూడాలని కోరారు. కొన్ని వీధుల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేవని ప్రశ్నించారు. గత పాలకుల హయాంలో మొర పెట్టుకున్న సమస్యలు ఇప్పటి వరకు పరిష్కారం కావడం లేదని కొందరు గ్రామస్థులు ఆరోపించారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సేవల్ని అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని స్పెషల్ ఆఫీసర్ హెచ్చరించారు. అనంతరం హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన కంది తిరుపతి రెడ్డిని గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో సన్మానించారు. వీరితో బాటుగా డైరెక్టర్లు ఓరుగంటి భారతి, ఎండీ కుతుబుద్దిన్, బొడిగె పర్శరాములు గార్లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి పి మంజుల, మాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, మెడికల్ ఆఫీసర్ నిహారిక, ఎనగంధుల లక్ష్మన్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల వీవోలు, గ్రామపంచాయితీ సిబ్బంది గందె అనురాధ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ తల్లి నూతన ఆలయ కమిటీ ఏర్పాటు

### -అధ్యక్షులుగా తీగుళ్ళ నరసింహా రెడ్డి

ఎండపల్లి ప్రభాతవార్త:



మండలంలోని కొత్త పేట గ్రామంలో పోచమ్మ తల్లి నూతన ఆలయ కమిటీని ,ఎన్నుకోవడం జరిగింది,అధ్యక్షులుగా తీ గుళ్ళ నరసింహా రెడ్డిని నియాకమయ్యారు, ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ,పోచమ్మ తల్లి ఆలయాన్ని,అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ,అందరి సహకారంతో ముందుకు వెళుతానని తెలిపారు, ఈ సందర్భంగా,గ్రామ తాజా మాజీ సర్పంచ్,ధర్మపురి బిజెపి నియోజక వర్గ ఇన్చార్జి,కొమ్ము రాంబాబు నరసింహా రెడ్డిని, శాలువాతో ఘనంగా సన్మానించి,కమిటీ సభ్యులకు అభినందనలు తెలియ జేశారు, ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా అట్ల దామోదర్ రెడ్డి, కొమ్ము రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఒక్కో కుల సంఘం నుండి ఒకరిని తీసుకోవడం జరిగిందనీ, ప్రధాన కార్యదర్శిగా తూకుంట్ల తిరుపతిరావు, బోయిన్పల్లి వెంకటరావు, ఉపాధ్యక్షులుగా మాసిపెద్ది గోపాలరావు, గంగాధరి రాజేశం, ఉప్పుగండ్ల సంతోష్, నక్క యాదగిరి, ఎనగంటి నరసయ్య, కుషనపల్లి రాజయ్య , బూరగడ్డ సంతోష్ ,జిరెడ్డి మల్లారెడ్డి ,చింతల మురళి, పోమ రాజేందర్ ,బండారి అశోక్, కడారి లింగయ్య బమ్మెర వెని స్వామి, కోడిపుంజుల రాయమల్లు, పార్వతి గట్టయ్య, నడిగోట్టు రవి, వేముండ్ల రాజమల్లు, పెద్దిరాజు జగదీష్ రాజ్, కార్యదర్శిగా నడిమెట్ల పురుషోత్తం, కోశాధికారిగా అట్ల జగన్మోహన్ రెడ్డి సహాయ కార్యదర్శులుగా మామిడిపల్లి రామయ్య, పొలోజు శ్రీనివాస్, సభ్యులుగా గొల్లపల్లి ఈశ్వరయ్య, బూరగడ్డ లచ్చయ్య, చొప్పదండి రాజయ్య, ఉప్పులేటి గంగయ్య, పోచంపల్లి భూమయ్య, గంగాధరీ రవి, తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎండపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ సమ్మయ్య అంతర్జాల వేదికగా తెలిపారు. రెండవ శనివారం సందర్భంగా గుల్లకోట,కొత్తపేట విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో ఉదయం 930 గంటల నుండి 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,గ్రామాల పరిధిలోని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఎ ఇ ఒక ప్రకటనలో కోరారు.

## పోస్టర్ ఆవిష్కరణ

ధర్మపురి ప్రభాతవార్త:




ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ బిల్లులతో పాటు కొత్త పీఆర్సీ అమలు కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 న హైదారాబాద్ లో ధర్మ గ్రహ దీక్ష చేపడుతున్నట్లు అందుకు సంబంధించిన పోస్టర్ ను స్థానిక తపస్ బాధ్యులు గురువారం ధర్మపురిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ బాధ్యులు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్మ గ్రహ దీక్షకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు రొట్టె శ్రీనివాస్, బండి మహేష్, కాశెట్టి రమేష్, బండి ప్రవీణ్, శీలం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలో ని విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఇ కొక్కు రాకేష్ కుమార్ తెలిపారు. రెండవ శనివారం సందర్భంగా గొల్లపల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ని గొల్లపల్లి పట్టణం,రాపల్లి వెనుగుమట్ల,రాఘవపట్నం, గుంజపడుగు గ్రామాల పరిధిలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఎ ఇ ఒక ప్రకటనలో కోరారు

## జగిత్యాల ప్రభుత్వాస్పత్రిలో నర్సుల డ్యాన్స్ లు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

డ్యూటీ టైంలో రోగులను గాలికి వదిలేసి ప్రభు త్వఆస్పత్రిలోని కొందరు నర్సులు చిందులు వేశారు. ఏకంగా ఆస్పత్రి లోని ఓ గదిలో ఫుల్ సౌండ్ పెట్టి డ్యాన్స్ ప్రోగ్రాం మొదలుపెట్టారు. పేషంట్స్ ఉన్న వార్డుల మధ్యలో గ లరూమ్ నుంచి భారీగా శబ్దం రావడంతో రోగుల బంధువులు ఆస్పత్రి ఆర్ఎంవో సుమను కు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఘటనపై ఆరా తీసేందుకు వెళ్లిన మీడియా సిబ్బంది ఆర్ఎంవోను వివరణ కోరగా ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగం గా డ్యాన్స్ ప్రాక్టీస్ చేసేందుకు తానే అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. వినాయక ఉత్సవాల సమయంలో కూడా పూజలు చేశామని, అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు అంటూ ప్రశ్నించారు. ఈ ఘటనపై వీహెచ్పి నాయకులు ఆస్పత్రి సూ పరిండెంట్ రాములుకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న అడి షనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఆస్పత్రికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. విచారణ జరిపి బాధ్యులపై శాఖాప రమైన చర్యలు తీసుకోవాలని సూపరిం డెంట్ కు సూచించారు.

## ధర్మ గ్రహ దీక్షను విజయవంతం చేయాలి

బుగ్గారం ప్రభాతవార్త 13 డిసెంబర్:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం యశ్వంత్రావుపేట గ్రామం హైస్కూల్లో ధర్మగ్రహ దీక్షకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని పిలుపునిచ్చారు పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను పిఆర్సి ని ప్రకటించాలని అదేవిధంగా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న అన్ని రకాల బిల్లులను చెల్లించాలని ఈనెల 17న రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్మగ్రహ దీక్షకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హాజరయ్యి విజయవంతం చేయాలని తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల ప్రధాన కార్యదర్శి ప్రకాష్ , ఉపాధ్యాయులు రఘునందన్, కిషోర్ బుగ్గారపు శ్రీలత,శాలిని. శ్రీనివాస్,రమేష్ తదితరులు పాల్గొన్నారు




## మెయింటెనెన్స్ దృశ్య రూరల్ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం
మెయింటెనెన్స్ దృశ్య రూరల్ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో శనివారం మధ్యాహ్నం 03.00 గంటల నుండి 05:00 గంటల వరకు 33/11 కేవి పొలాస సబ్ స్టేషన్ 33/11 కేవీ కల్లెడ సబ్ స్టేషన్ 33/11కేవీ లక్ష్మీపూర్ సబ్స్టేషన్లలో మెయింటనెన్స్ దృష్ట్యా పొలాస కల్లెడ లక్ష్మీపూర్ సబ్ స్టేషన్ పరిదులలోని పొలాస గుల్లపేట అగ్రికల్చర్ కాలేజ్ ఎక్స్ప్రెస్ ఫీడర్ లక్ష్మీ పూర్ జాబితాపూర్ ధర్మారం తిమ్మాపూర్ కల్లెడ సబ్ స్టేషన్ పరిధిలోని అనంతరం రోడ్డం కల్లెడ తక్కళ్ళపల్లి సంగంపల్లి సోమనపల్లి హబ్సిపూర్ గుటరాజపల్లి గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని బి సుందర్ ఎఎఇఓపి పొలాస కోరారు

# అయోధ్యలో.. భరతనాట్యంలో ప్రతిభ కనబర్చిన ఆల్ఫోర్స్ విద్యార్థిని

మెదటి పేజి తరువాయి..

ఆర్టిస్ట్ ఫ్యాక్టరీ–వైజాగ్, శ్రీసాయి నటరాజ ఆర్ట్స్ అకాడమీ, తిరుపతి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థినీ లియా తన భరతనాట్య ప్రతిభను చాటి, నాట్య ప్రదర్శనలో అందరిని మంత్రముగ్దులను చేసింది. అక్కడ నిర్వాహకులు లియాను సత్కరించి, మెమొంటో, ప్రశంస పత్రాన్ని అందజేసారు. శుక్రవారం ఆయోధ్య నుండి వచ్చిన చిన్నారి లియాను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి విద్యార్థినీని అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో భరతనాట్య ప్రదర్శనలో విజయం సాధించి, హుజురాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. గత 34 సంవత్సరాలుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలలో విద్యతో పాటు విద్యార్థుల మనోవికాసం మరింత వృద్ధి చెందే విధంగా ఇతర కార్యక్రమాలలో ముందుకు సాగేవిదంగా తన విద్యాసంస్థలు ప్రోత్సహిసు_ందన్నారు. ఇంక రానున్న రోజుల్లో విద్యార్థులు మారుతున్న



సమాజం మార్పులకు అనుగుణంగా విద్యారంగంలో వారిని తీర్చిదిద్దుతామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ముంజాల సంగీత, తోటి ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉన్న ఆలోచనలను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ దోహదం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్‌లో సైన్స్ ఫెయిర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సైన్స్‌కు సంబంధించి విద్యార్థుల్లో ఉన్న ప్రయోగాత్మక ఆలోచనలను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ దోహదపడతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌లో ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు, విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన ఆహారం భోజనంగా అందించాలని, ఎలాంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు. పాఠశాలల్లో విద్యతోపాటు విద్యార్థులకు అవసరమైన వినోదం సైతం ఉండాలని, సైన్స్ ఫెయిర్ నిర్వహణ, పర్యాటక ప్రాంతాలకు సంబంధించి కార్యక్రమాలను ప్లాన్ చేయడం చాలా మంచిదని కలెక్టర్ తెలిపారు. అనంతరం రామగుండంలోని జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జిల్లా సైన్స్ అధికారి రఘునందన్ రావు, మండల విద్యా శాఖ అధికారులు, సంబంధిత అధికారులున్నారు.

# రౌడీ షీట్ అనే పదం మీ పిల్లల భవిష్యత్ నాశనం చేస్తుంది





**- చట్టాన్ని ఎవరైతే గౌరవిస్తారో వారికి మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్**

**- ఎవరైతే ఉల్లంఘిస్తారో వారిపై కఠిన చర్యలు**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- పెద్దపల్లి జిల్లాలోని రౌడీ షీటర్స్‌కు కౌన్సెలింగ్**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పుట్టుకతోనే ఏ ఒక్క వ్యక్తి నేరాలు చేసి క్రిమినల్స్‌గా మారరని, కొన్ని పరిస్థితుల్లో మాత్రమే మద్యం మత్తులో వివిధ రకాల ప్రలోభాలకు గురి చేస్తూ వారిని పావుగా వాడుకొని కొంత మంది వారి స్వలాభాల కోసం మంచి వారిని సైతం క్రిమినల్స్‌గా తయారు చేస్తున్నారని, రౌడీ షీట్ అనే ఒక పదం మీ పిల్లల భవిష్యత్ నాశనం చేస్తుందని, రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్స్‌లో శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లాలో రౌడీ షీటర్స్‌లలోఓ మార్పులో భాగంగా మానవీయ కోణంతో ఫర్ బెటర్ లైఫ్ అనే నినాదంతో రౌడీ షీటర్స్‌లో మార్పు కోసం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సమాజంలో తొందరగా గుర్తింపు పొందాలనుకునే దురాశతో కొంత మంది వ్యక్తులు కాంట్రాక్ట్ మర్డర్స్, గంజాయి, మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తూ సమాజంలో ఆర్థికంగా నిలదొక్కేందుకు చూస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడం వల్ల వారు జైలు జీవితం గడిపి, పీడి యాక్ట్, రౌడీ షీటర్లుగా నమోదవుతున్నారని, దీంతో సమాజంలో ఎక్కడికి వెళ్లిన అలాంటి వాళ్లను చిన్న చూపు చూస్తారని, అదేవిధంగా వారి పిల్లలు కూడా ఎక్కడికి వెళ్లిన వారిని చులకన భావంతో చూస్తారని సిపి పేర్కొన్నారు. రౌడీ షీటర్స్ ఎలాంటి కేసుల్లోనైనా, గ్రూపు తగాదాల్లోనైనా ఎవరి ప్రోద్బలంతో, ప్రలోబాలతోనైనా నేరాలలో పాల్పంచుకోవద్దని, ఎవరైనా భవిష్యత్‌లో నేరాలలో పాల్పంచుకుంటూ చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర జీవితం వీడి ప్రస్తుత సమాజంలో సత్ప్రవర్తనతో మెదిలి హుందాగా జీవించాలని సూచించారు. ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉంటుందని సిపి తెలిపారు. చట్టాన్ని ఎవరైతే గౌరవిస్తారో వారికి మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్ కొనసాగిస్తామని, ఎవరైతే ఉల్లంఘిస్తారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, గోదావరిఖని ఎసిపి ఎం.రమేష్, సిఐలు సుబ్బారెడ్డి, ప్రసాద్ రావు, ఇంద్రసేనా రెడ్డి, ఎస్ఐలు అశోక్ రెడ్డి, వెంకటేష్, లక్ష్మణ్, ఎస్ఐ బి.మల్లేష్ తదితరులున్నారు.

# కలుషిత నీరు చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి

**- ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్**

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** కలుషిత నీరు గుండ్ల చెరువులోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ అధికారులకు తెలిపారు. గుండ్ల చెరువు మురుగునీటితో కలుషితం అవుతుందని పలువురు హుజురాబాద్ ప్రజలు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆయన శుక్రవారం మురుగు నీరు వెళ్లే ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో పలు విషయాలపై చర్చించారు. నీరు కలిషితం కాకుండా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో సిహెచ్ రమేష్ బాబు, తహశీల్దార్ కే. కనకయ్య, మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఆర్ఐ శేఖర్ తదితరులు ఉన్నారు.



# సి పి ఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**కార్డియా మరణాలు చాలా వరకు .. నియంత్రించవచ్చు**

**ఆకస్మిక గుండెపోట్ల నుండి ప్రజలను రక్షించేందుకు అన్నిస్థాయిలకు చెందిన పోలీసులకు సి పి ఆర్ పై శిక్షణ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:** క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సి పి ఆర్ (హృదయ శ్వాసకోశ పురర్జీవనచర్య) పై శిక్షణ పొందడం ద్వారా కొంతమేర గుండె పోటు మరణాలను నియంత్రించే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఐ ఎం ఎ హాల్లో శుక్రవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ వారి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులకు సిబ్బందికి సి పి ఆర్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... ఇటీవల కార్డియా అరెస్టుతో పలువురు ఆకస్మిక మృతి చెందడం చాలా బాధాకరమైన దీని ద్వారా ఎవరు మృతి చెందకూడదు అనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సి పి ఆర్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన వచ్చినప్పుడే కార్డియా మరణాలు చాలా వరకు నియంత్రణలోనికి వస్తాయని అన్నారు. ఆకస్మిక గుండెపోట్లు సంభవించిన సందర్భాల్లో సి పి ఆర్ విధానం ద్వారా గుండెకు రక్తప్రసరణం అందడం, నోటిద్వారా ఆక్సిజన్ అందించడం వల్ల గుండె పనిచేయడం ప్రారంభించి ప్రమాదానికి గురైనవారిని రక్షించవచ్చని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యఉండే పోలీసులకు ఆకస్మిక గుండెపోట్లు సంభవించిన వ్యక్తులు తారసపడే అవకాశం ఉన్నదందున, అన్నిస్థాయిలకు చెందిన పోలీసులు పూర్తిస్థాయిలో శిక్షణ పొందినట్లయితే అలాంటి వ్యక్తుల ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. గుండెపోటు వచ్చిన వారికి ఆన్ ది స్పాట్ సి పి ఆర్ చేయడం వల్ల వారి యొక్క ప్రాణాలను కాపాడడం జరుగుతుంది ఈ యొక్క సి పి ఆర్ చేసే కాలని గోల్డెన్ హవర్ భావించడం జరుగుతుందని అన్నారు. గుండెపోటు సంభవించినప్పుడు సి పి ఆర్ చేయడం ద్వారా చాలా వరకు ప్రాణాని కాపాడవచ్చు అని అన్నారు. పోలీస్ సిబ్బంది లో ముఖ్యంగా ట్రాఫిక్ విధులు, బ్లూ కోట్ , పెట్రో కార్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఈ యొక్క దిశిళి పై ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క శిక్షణ కార్యక్రమాన్ని పోలీస్ మరియు వైద్య శాఖ వారి సహాయంతో విడతల వారీగా జిల్లాలో ఉన్న క్షేత్రస్థాయిలో ఉండేటి ఆటోడ్రైవర్లకు, హోటల్లో పనిచేసే సిబ్బంది పెట్రోల్ బంక్ లో పనిచేసే వారికి దిశిళి తో పాటూ రోడ్డు ప్రమాదాల సంభవించినప్పుడు ప్రథమ చికిత్స పై ఈ శిక్షణ ఇవ్వడం ద్వారా మరణాలు చాలా వరకు నియంత్రణలోనికి వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చందర్ గారు, ఐ ఎం ఎ ప్రెసిడెంట్ డాక్టర్ హేమంత్, వైస్ ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజ్ డాక్టర్ సునీల్, ఐ ఎం ఎ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్, మరియు డాక్టర్లు సుధీర్ కుమార్, నరేష్, సంతోష్ రెడ్డి, హిమబిందు, స్రవంతి, ఇన్స్పెక్టర్లుశ్రీనివాస్ , రఫీక్ ఖాన్, నిరంజన్ రెడ్డి, వేణుగోపాల్, రామ్ నర్సింహారెడ్డి, కృష్ణారెడ్డి, రవి, ఆర్ ఐ వేణు, మరియు ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న క్షేత్రం... భక్తజన సంద్రం

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం శుక్రవారం భక్తజన సంద్రంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. సుమారు 35వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

